

జై భీమ

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా



సంపుటి - 07 | సంచిక 351 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 22, నవంబర్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





















పరువు కన్నా.. పైస సంపాదనే మిన్నా?

ప్రాణం కన్నా పైసకే విలువ ఇస్తున్నారు

12 సంవత్సరాల ప్రభుత్వ పాలనలో లక్షల కోట్ల అప్ప

పేదలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడుతుంది

ధనిక రాష్ట్రాలన్నీ దరిద్రంగా

మారిపోతుండడానికి కారణం ఏమిటి

రాజకీయ నాయకులు ఆత్మ గౌరవాన్ని అమ్ముకుంటున్నారు

ప్రభుత్వ అధికారులు వృత్తి ధర్మంలో వ్యసనాలకు

పాల్పడుతున్నారు

ఒక్కొక్కడు లక్ష కోట్ల వరకు సంపాదిస్తే

వాన్ని మనిషి అంటారా

ప్రజల బతుకులను పాడు చేస్తున్నారు

అవినీతిపరులకు ఉద్యోగం పోతుందనే భయం లేనప్పుడు

ఎలా మారుతారు

ఎంత అవినీతి చేసిన అంతా వెనులుబాటు దొరుకుతుంది

ప్రతి సంక్షేమంలో పైరవీలే అసలైన ప్రజలకు లబ్ధి

చేకూరెదెన్నడు : డాక్టర్ బరిగెల శివ



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

ప్రజాసేవ పేరుతో అధికార పీఠాలు అధిరోహించి వ్యక్తిగత ఆస్తుల పెంపకానికే ప్రాధాన్యత ఇస్తున్నారా? ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేయాల్సిన నిధులు అక్రమార్కుల జేబుల్లోకి చేరుతున్నాయా? 12 ఏళ్ల పాలనలో లక్షల కోట్ల అప్పులు పేరుకుపోవడానికి కారణాలేమిటి? ధనిక రాష్ట్రాలు సైతం అప్పుల ఊబిలో కూరుకుపోతుంటే పాలకుల ఆస్తులు మాత్రం ఎలా పెరుగుతున్నాయి? పేదలు కనీస అవసరాలు తీర్చుకోలేక పస్తులుండాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడుతోంది? రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు ఆత్మగౌరవం కన్నా పైస సంపాదనకే విలువ ఇస్తున్నారా? ప్రభుత్వ వ్యవస్థల్లో అవినీతికి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు ఎందుకు ఉండటం లేదు? సంక్షేమ పథకాలలోనూ పైరవీలు, అక్రమాలు చోటుచేసుకుంటే సామాన్యులకు న్యాయం జరిగేదెప్పుడు? అక్రమంగా సంపాదించిన సొమ్ముతో ఆస్తులు పెంచుకుంటూ ఆలయాల్లో విరాళాలు ఇస్తే పాపాలు తొలగిపోతాయా? ప్రజల జీవితాలను మెరుగుపరచాల్సిన పాలకులు, అధికారులు నిజాయితీతో బాధ్యతలు నిర్వర్తించినప్పుడే సమాజానికి మేలు జరుగుతుందని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు. - హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

2

గోదావరి పుష్కరాలకు భారీ ఏర్పాట్లు


2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు పుష్కరాలు

10 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా

రూ.3,723 కోట్లతో అభివృద్ధి పనులు

4,000 ప్రత్యేక బస్సులు.. 1,560 రైళ్లు

135 భాషల్లో ఏఐ చాట్‌బాట్ సేవలు



4

కాళోజీ కళాక్షేత్రం కళా, సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలకే కేటాయించాలి

కళాక్షేత్రంలో ప్రభుత్వ కార్యాలయాల తరలింపునకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల నిరాకరణ

హన్మకొండ, 21 నవంబర్ 2026(జై భీమ్ న్యూస్)

ప్రజాకవి కాళోజీ నారాయణరావు స్మారకంగా నిర్మించిన కాళోజీ కళాక్షేత్రాన్ని కళా, సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలకే కేటాయించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. కాళోజీ కళాక్షేత్రంలోకి ప్రభుత్వ కార్యాలయాలను తరలిస్తున్నారనే వార్తల నేపథ్యంలో ముఖ్యమంత్రి స్పందించారు. కళాక్షేత్రంలోకి ప్రభుత్వ కార్యాలయాలను తరలించవద్దని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్‌ను ఆదేశించారు. అలాగే, కాళోజీ ఫౌండేషన్ సభ్యులతో చర్చించి కళాక్షేత్రంలో నిర్వహించాల్సిన కళా, సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలను ఖరారు చేయాలని కలెక్టర్‌కు సూచించారు. ప్రజాకవి కాళోజీ నారాయణరావు స్మారకంగా నిర్మించిన కళాక్షేత్రం ఆయన ఆశయాలకు అనుగుణంగా కళా, సాహిత్య రంగాల అభివృద్ధికి వేదికగా నిలవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.





2

గ్రామాల అభివృద్ధికి నిధుల కొరత

కాంగ్రెస్ పాలనలో గ్రామాల అభివృద్ధి కుంటుపడింది

పంచాయతీల ఖర్చులు భారీగా తగ్గాయి

ఆర్బీఐ నివేదికలో వెల్లడైన వివరాలు

రూ.16.59 లక్షల నుంచి రూ.6.24 లక్షలకు తగ్గిన వ్యయం

రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

డ్రగ్స్ మాఫియాకు హైదరాబాద్ సీపీ మహేష్ భగవత్ స్ట్రాంగ్ వార్నింగ్..

డ్రగ్స్ విక్రయాలు, సరఫరాకు పాల్పడితే

ఆస్తులు, భవనాలు సీజ్ చేస్తాం



హైద్రాబాద్, 21 నవంబర్ 2026(జై భీమ్ న్యూస్)

నగరంలో డ్రగ్స్ మాఫియాపై ఉక్కుపాదం మోపుతామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ మహేష్ భగవత్ హెచ్చరించారు. డ్రగ్స్ విక్రయాలు, సరఫరాకు పాల్పడే వారిపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. డ్రగ్స్ వ్యాపారం ద్వారా సంపాదించిన ఆస్తులను సీజ్ చేయడంతో పాటు, డ్రగ్స్ సరఫరాకు ఉపయోగించే భవనాలను సైతం సీజ్ చేస్తామని హెచ్చరించారు. డ్రగ్స్ మాఫియా కార్యకలాపాలకు పాల్పడే నేరస్థులకు ఇకపై ఎలాంటి అవకాశం ఉండదని, నగరంలో డ్రగ్స్ వ్యాపారాన్ని అరికట్టేందుకు కఠిన చర్యలు చేపడతామని సీపీ తెలిపారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

పరువు కన్నా పైస సంపాదనే మిన్న ?

ప్రాణం కన్నా పైసకే విలువ ఇస్తున్నారు
12 సంవత్సరాల ప్రభుత్వ పాలనలో లక్షల కోట్ల అప్పు
పేదలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడుతుంది
ధనిక రాష్ట్రాలన్నీ దరిద్రంగా మారిపోతుండడానికి కారణం ఏమిటి
రాజకీయ నాయకులు ఆత్మ గౌరవాన్ని అమ్ముకుంటున్నారు
ప్రభుత్వ అధికారులు వృత్తి ధర్మంలో వ్యసనాలకు పాల్పడుతున్నారు
ఒక్కొక్కడు లక్ష కోట్ల వరకు సంపాదిస్తే వాన్ని మనిషి అంటారా
ప్రజల బతుకులను పాడు చేస్తున్నారు
అవినీతిపరులకు ఉద్యోగం పోతుందనే భయం లేనప్పుడు ఎలా మారుతారు
ఎంత అవినీతి చేసిన అంతా వెసులుబాటు దొరుకుతుంది
ప్రతి సంక్షేమంలో పైరవీలే అసలైన ప్రజలకు లబ్ధి చేకూరెదెన్నడు
డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

అడ్డగోలు సంపాదనలో పడి ఆత్మ గౌరవాన్ని చంపుకుంటున్న వ్యక్తులు ప్రజల జీవితాలను నాశనం చేయడానికి మాత్రమే పుట్టినారని డాక్టర్ బరిగెల శివ హెచ్చరించారు. అబద్దాలను ఎంత సునాయాసంగా నిజాలుగా చిత్రీకరిస్తూ రాజ్యమేలుతున్నారో నేటి పాలకులను చూస్తే స్పష్టంగా అర్థమైపోతుంది అన్నారు. ప్రజల సొమ్ముతో రాజ్యాన్ని పాలించడం రాజ్యాధికారానికి అధిపతులుగా భావించుకుంటూ పరువు ప్రతిష్టలను మంట కలుపుకొని పైస సంపాదన మీద మాత్రమే ఆసక్తిని కనపరుస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. అభివృద్ధి చెందిన మనుషులలో పరువు ప్రతిష్టలతో పాటు ఆత్మగౌరవాలు ఉంటాయన్నది నిజమని తెలిసినప్పటికీ వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా కేవలం పైస సంపాదన మీద మాత్రమే దృష్టి పెట్టి ప్రజల సొమ్మును వక్రమార్గంలో దోచుకోవడం గొప్పదనం లాగా భావించుకుంటూ కేవలం అవన్నీ అధిపత్యం కలిగిన వ్యక్తులతో మాత్రమే సాధ్యమవుతుందనే పద్ధతిలో జీవిస్తున్న వ్యక్తులు పరువు పోతున్న ప్రాణం పోతున్న పట్టింపు లేకుండా పైసా సంపాదన మీద మాత్రమే మోజు కనపరుస్తున్నారని మొత్తం మీదుగా పైస సంపాదన మోజులో పడి ప్రాణాలను సైతం లెక్కచేయడం లేదని హెచ్చరించారు. మోసానికి ప్రతిరూపం పైసా సంపాదన కాగా..... ధనాపేక్ష ఉన్నటువంటి మనుషులు అబద్దాలతో మాత్రమే బ్రతుకుతున్నారని హెచ్చరించారు. ప్రభుత్వ వ్యవస్థలు నడుపుతున్న అధికారులు అందరూ వ్యవస్థలను వ్యక్తిగత స్వార్థాల కోసం ఉపయోగించుకుంటూ వ్యవస్థలలో పనిచేస్తున్న ఇతర స్థాయి అధికారులను డబ్బులను వసూలు చేసే కూలి మనుషుల్లాగా పని మనుషుల్లాగా బౌన్సర్ లాగా పెట్టుకొని ప్రభుత్వ వ్యవస్థలోని సొమ్మునే కాకుండా ఇతరత్రా లాభాలు చేకూర్చబడే ప్రతి చోట డబ్బులను వసూలు చేస్తూ వ్యవస్థ నాశనాలను దగ్గరుండి పెంచి పోషిస్తున్నారని దీన్ని బట్టి చూస్తే పై స్థాయి అధికారులే కాకుండా కింది స్థాయి అధికారి వరకు పైస సంపాదన అనే లాలూచికి అలవాటు పడి ఆత్మగౌరవంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పూర్తిగా అమ్ముకుంటున్నారని హెచ్చరించారు.

నోట్ల సంపాదన ముసుగులో నిజాయితీపరులు..

ప్రభుత్వ అధికారులైన రాజకీయ నాయకులైన ప్రజాప్రతినిధులైన ఉన్నత స్థాయిలో ఉంటూ ప్రతి సందర్భంలో నిజాయితీగా ప్రవర్తిస్తున్నట్లు నటిస్తూ అధికార హోదాను ఆస్తుల సంపాదనకు వాడుకుంటున్నారని తీవ్రంగా మండిపడ్డారు. దేశంలోని ప్రతి రాష్ట్ర ముఖ్యమంత్రి వాళ్ల ఆస్తులు 100 శాతం స్ట్రైక్ రేట్ తో అభివృద్ధి పరుచుకుంటూ ప్రజాసేవ చేస్తున్నామని అబద్ధాలాడడం రాజకీయ మోసంతో పాటు తమను తాము నిండా ముంచుకుంటున్నారని హెచ్చరించారు. నోట్ల సంపాదన కోసం ఇంతలా దిగజారుతున్న వ్యక్తుల స్వభావాన్ని బట్టి ప్రజాస్వామ్యం తీవ్రంగా నిరాశ చెందుతుందని ఆవేదన చెందారు. కేవలం పైస సంపాదన కోసం మాత్రమే అధికారాలను రాజ్యాధికారాలను అడ్డం పెట్టుకొని జీవిస్తే ప్రజల ఉసురు తాకక తప్పదు అన్నారు. కార్మికులను మోసం చేయడం కూలీలను మోసం చేయడం రైతులను మోసం చేయడం దినసరి కూలీలను మోసం చేయడం పార్ట్ టైం ఉద్యోగులను మోసం చేయడం కాంట్రాక్టు ఉద్యోగులను మోసం చేయడం అధికార వ్యవస్థలను నడిపిస్తున్న అధికారులకు వెన్నతో పెట్టిన విద్య లాంటిదని తెలిసినప్పటికిని వాళ్లతోనే ప్రభుత్వ వ్యవస్థలను నెట్టుకొస్తూ వాళ్లతోనే వెట్టిచాకిరి చేయిస్తూ వాళ్లనే మోసగించడం ఎంతటి దౌర్భాగ్యమో అధికారాన్ని అనుభవిస్తూ దందా చేస్తున్న వ్యక్తులకు, మోసపూరితమైన స్వభావాన్ని కలపరుస్తున్న అధికారులకు స్పష్టంగా అర్థం కావాల్సి ఉందన్నారు. కేవలం పైస సంపాదన కోసం ఎంతకైనా దిగజారి పోగలమనే స్వభావం మాత్రం ఎవడైతే ఎక్కువగా అబద్ధాలు ఆడుతూ మోసాలు చేస్తూ అధికార కుర్చీలను గట్టిగా పట్టుకొని వదలకుండా వ్యవస్థలను నాశనం చేస్తున్నాడో వాడే నిజమైన మోసగాడని అలాంటి వాళ్ళతో ప్రజాస్వామ్యం తీవ్రమైన ప్రమాదంలోనికి నెట్టివేయబడిందని అలాంటివాడు.... వాడు మాత్రమే...బాగుపడితే చాలు అనుకునే స్వభావాన్ని కనపరుస్తూ ప్రజాస్వామ్యాన్ని సమాజాన్ని పూర్తిగా నాశనం లోనికి నెట్టేస్తున్నారని హెచ్చరించారు. మనుషులకు అధికారం రాగానే కండ్లు నెత్తికెక్కిపోయి భూమిపైన నడవలేని స్థితిలో అహంకారాన్ని పెంచుకుంటున్నారని అధికారం కాస్త ఊడిపోతే గానీ మనుషులకైనా వ్యక్తులకైనా అధికారులకైన అహం తగ్గుతుందని అలాంటప్పుడు అధికారంలో ఉన్నప్పుడే అహంకారాన్ని తగ్గించుకొని పదిమందికి మేలు చేసి సమాజంలో మంచి గుర్తింపు సంపాదించుకొని జీవించాలని ప్రతి ఒక్కరు గుర్తించాల్సి ఉంటుందన్నారు. ప్రజల సొమ్ముతో అధికారులు అనుభవించే వ్యక్తులు కూడా వాళ్ల ఇంట్లో సొమ్ముతో పనిచేస్తున్నామనే విధంగా ప్రవర్తిస్తుండడం మానుకోవాల్సి ఉంటుంది అన్నారు.

ప్రజాసేవతోనైనా పాపాలు కడుక్కోవాలి..

ఎవడైతే ఎక్కువగా మోసాలు చేసి ఆస్తులను సంపాదిస్తారో అలాంటి ఆస్తులను సంపాదిస్తున్న వ్యక్తులందరూ పుణ్యక్షేత్రాలు అంటూ భగవంతుని ఆశీర్వాదాలు అంటూ గుళ్ళు గోపురాలు చుట్టు తిరగడం ప్రదక్షిణలు చేయడం పూజలు పురస్కారాలు లాంటివి చేస్తూ సంపాదించిన సొమ్మంత ఆలయాల్లో హుండీలో చేస్తూ వాళ్లు అక్రమంగా సంపాదించిన పాపానికి ప్రాయశ్చితాన్ని చేసుకుంటున్నామని లోలోపల ఆనంద పడుతున్నారు గాని అక్రమంగా సంపాదించి, అవినీతిగా సంపాదించిన సొమ్మును దేవునికి కట్టబెడుతూ మరింత మోసానికి పాల్పడుతున్నారని గమనించలేకపోతున్నారన్నారు.ఆలయాల సొమ్ము ప్రభుత్వాలకు చేరుతుండగా ప్రభుత్వాలు ఆలయాల సొమ్మును తిరిగి అధికార కార్యాలయాల నడుపుదలకు ఉపయోగిస్తుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. తిరిగి ఆట్టి సొమ్మును వ్యవస్థలలో పనిచేస్తున్న అధికారులే గుర్తించలేకపోతున్నారని అన్నారు. ఎటు తిరిగి అవినీతి సొమ్మంతా మరల అధికారుల చింతకే చేరువవుతుందని గుర్తు చేశారు.... అనాధాశ్రమాలు వృద్ధాశ్రమాలు చిన్నపిల్లల ఆశ్రమాలు వికలాంగుల ఆశ్రమాలు,కుష్ట వ్యాధుల ఆశ్రమాలు, పెరాలసిస్ ఆశ్రమాలు, దేశవ్యాప్తంగా లక్షల సంఖ్యలో పెరిగిపోయాయని ముఖ్యంగా అనాధాశ్రమాలు నిధులు లేక విలవిలలాడుతున్నాయని చిన్న పిల్లలకు వృద్ధులకు సహాయం చేయడానికి మనసున్న అధికారులంతా మనసున్న రాజకీయ నాయకులంతా మనసున్న ప్రజాప్రతినిధులు అంతా మనసున్న ప్రభుత్వాలు అన్ని అలాంటి ఆశ్రమాలకు రాజకీయాలకు అతీతంగాను అధికార పదవులకు అతీతంగాను చేయుటనందిస్తూ సహాయ పడాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ప్రతి మనిషికి మరో జన్మంటూ ఉంటుందో లేదో తెలియదు గాని ఉన్న జన్మలో ఎంత గొప్పగా జీవించామన్నది మాత్రమే గొప్పగా అనువదించుకోవాల్సి ఉంటుందని అన్నారు.... ఆస్తుల సంపాదన మోజులో పడి లేని సమస్యలను కొనితెచ్చుకుంటూ అవినీతితో సంపాదించిన సొమ్ముతో ఆస్తులను పెంచుకొని వాటిని తరతరాల కుటుంబ సభ్యులకు కట్టబెడుతూ పాపాలను అంటగట్టడం కన్నా ఉన్నదాంట్లో నిజాయితీగా జీవిస్తూ సమాజాన్ని ప్రభావితం చేయడం సమాజాన్ని మేల్కొల్పడం 10 మంది పేదవాళ్లకు అన్నం పెట్టే మార్గాలను ఏర్పాటు చేయడం వల్ల సమాజం గర్వించిన వ్యక్తులుగా ఈ లోకంలో జీవించగలమన్న సంగతిని ప్రతి ఒక్కరు గుర్తేగాలన్నారు.

గోదావరి పుష్కరాలకు భారీ ఏర్పాట్లు

2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు పుష్కరాలు
10 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా
రూ.3,723 కోట్లతో అభివృద్ధి పనులు
4,000 ప్రత్యేక బస్సులు.. 1,560 రైళ్లు
135 భాషల్లో ఏఐ చాట్‌బాట్ సేవలు

అమరావతి, నవంబర్ 22 (జై భీమ్ న్యూస్) :

2027లో నిర్వహించనున్న గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేపడుతోంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు 12 రోజుల పాటు జరగనున్న ఈ పవిత్ర పుష్కరాలకు దేశవిదేశాల నుంచి సుమారు 10 కోట్ల మంది భక్తులు తరలివస్తారని అధికారులు అంచనా వేశారు. పుష్కరాల నిర్వహణ కోసం 22 శాఖల పరిధిలో రూ.3,723.69 కోట్ల అంచనా వ్యయంతో 4,862 పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయగా, ఇప్పటికే రూ.2,051.70 కోట్ల విలువైన 2,260 పనులకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ప్రస్తుతం రూ.649.70 కోట్ల విలువైన 659 పనులు ప్రారంభం కాగా, రూ.25.53 కోట్ల విలువైన 69 పనులు పూర్తయ్యాయి. పనుల పురోగతి, నిధుల వినియోగాన్ని పారదర్శకంగా పర్యవేక్షించేందుకు శాఖల వారీగా, జిల్లాల వారీగా వివరాలను ప్రత్యేక పోర్టల్‌లో నమోదు చేయాలని సీఎం ఆదేశించారు. పుష్కరాలను కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, యువత సహకారం తీసుకోవాలని సూచించారు. విధుల్లో పాల్గొనే సిబ్బందికి ముందస్తు శిక్షణ ఇవ్వడంతో పాటు శాఖల మధ్య సమన్వయం కోసం నిరంతరం సమావేశాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని 440 ఘాట్ల వద్ద భక్తులకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించారు. తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుధ్య నిర్వహణ, వ్యర్థాల తొలగింపు, తాగునీరు, విద్యుత్ దీపాల ఏర్పాటుకు రూ.464 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వైదిక కార్యక్రమాల నిర్వహణ, భక్తుల బస, వాహనాల పార్కింగ్‌కు విస్తృత స్థలాలను కేటాయించడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ రహదారులను అభివృద్ధి చేయనున్నారు. రద్దీ నియంత్రణకు 268.12 కిలోమీటర్ల మేర బారికేడ్లు ఏర్పాటు చేయనున్నారు. భక్తుల రవాణా సౌకర్యార్థం ఆర్టీసీ ద్వారా 4,000 ప్రత్యేక బస్సులు, 649 గ్రీన్ బస్సులు నడపనుండగా, రైల్వే శాఖ సహకారంతో 1,560 ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకురానున్నారు. రాజమండ్రి రైల్వే స్టేషన్‌లో అదనపు ప్లాట్‌ఫారం, కొత్త ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నారు. పుష్కరాల ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. వివిధ రాష్ట్రాలు, దేశాల నుంచి వచ్చే భక్తులకు సమాచారం అందించేందుకు 135 భాషల్లో సేవలందించే ప్రత్యేక ఏఐ చాట్‌బాట్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. అత్యవసర వైద్య సేవల కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో అదనంగా 100 పడకలు సిద్ధం చేయడంతో పాటు ప్రతి ఘాట్ వద్ద వైద్య బృందాలు, అంబులెన్సులు అందుబాటులో ఉంచనున్నారు. సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ ఆధునికీకరణ, అభివృద్ధి పనులను 2027 ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని సీఎం లక్ష్యంగా నిర్దేశించారు. పోలవరం ప్రాజెక్టును సైతం పుష్కరాలకు ముందే పూర్తి చేసి ప్రారంభించేలా పనులు వేగవంతం చేయాలని సూచించారు. భక్తులకు జల రవాణా అనుభూతిని అందించేందుకు రాజమహేంద్రవరం నుంచి పోలవరం వరకు 40 కిలోమీటర్ల పరిధిలో ఆరు ఫ్లోటింగ్ పంటూన్లు ఏర్పాటు చేయనున్నారు. పుష్కరాలను పర్యావరణహితంగా నిర్వహించేందుకు ప్లాస్టిక్ నిషేధం, వ్యర్థాల నిర్వహణ, గోదావరి జలాల కాలుష్య నివారణ, సౌర విద్యుత్ వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పేలా గోదావరి నదీ హారతి, సామూహిక కూచిపూడి నృత్య ప్రదర్శనలు, భారీ దీపాలంకరణ, గోదావరి ముగ్గుల పోటీలు, సామూహిక యోగా కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

గ్రామాల అభివృద్ధికి నిధుల కొరత

కాంగ్రెస్ పాలనలో గ్రామాల అభివృద్ధి కుంటుపడింది
పంచాయతీల ఖర్చులు భారీగా తగ్గాయి
ఆర్బీఐ నివేదికలో వెల్లడైన వివరాలు
రూ.16.59 లక్షల నుంచి రూ.6.24 లక్షలకు తగ్గిన వ్యయం
రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్, నవంబర్ 22 (జై భీమ్ న్యూస్) :

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ గ్రామాలు నిధుల కొరతతో అభివృద్ధికి దూరమవుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ హయాంలో అభివృద్ధి బాటలో పయనించిన గ్రామాలు ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల ఖర్చులు భారీగా తగ్గిపోయాయని పేర్కొంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) విడుదల చేసిన 'ఫైనాన్సెస్ ఆఫ్ పంచాయతీరాజ్ ఇన్‌స్టిట్యూషన్స్' నివేదికను ప్రస్తావిస్తూ కేటీఆర్ ఈ వివరాలను వెల్లడించారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణలోని ఒక్కో గ్రామ పంచాయతీ సగటున రూ.16.59 లక్షలు ఖర్చు చేయగా, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో 2024-25 ఆర్థిక సంవత్సరం నాటికి ఆ వ్యయం రూ.6.24 లక్షలకు పడిపోయిందని తెలిపారు. గ్రామ పంచాయతీల ఖర్చులు తగ్గిపోవడం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. ప్రజలు చెల్లిస్తున్న పన్నులు, ప్రభుత్వం తీసుకువస్తున్న అప్పులు అభివృద్ధి పనులకు చేరడం లేదని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి పాలనలో పల్లె నుంచి పట్నం వరకు ఎక్కడా అభివృద్ధి కనిపించడం లేదని, జరుగుతున్నదంతా విధ్వంసమేనని ఆయన విమర్శించారు.

సిద్ధిపేట ఒకప్పుడు ఎట్లా ఉండే ఇప్పుడు ఎట్లా ఉంది

మాజీ మంత్రి జీవన్ రెడ్డి

హరీష్ రావు హయంలో సిద్ధిపేట అభివృద్ధి చేందిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి కతాబునిచ్చారు. పలు విద్యా సంస్థలు వచ్చాయని గుర్తు చేసారు. హరీష్ రావు, కేసీఆర్ అడుగులో అడుగు వేస్తూ ఉద్యమంలో భాగమై తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ గారి వెంబడి ఉండి రాష్ట్ర ఏర్పాటుకు తోడు అందించి రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకున్న వ్యక్తి అని అన్నారు.దరేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడు హరీష్ రావు బిజెపి పార్టీతో టచ్ లో ఉన్నాడు. వెళ్లడం లేదంటే గుడిలో ఒట్టు పెట్టుకోవాలని అంటున్నాడు. టిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి, ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టడానికి హరీష్ రావు ఎంతో కష్టపడుతున్నాడు. హరీష్ రావు ఒట్టు పెట్టుకోవడం కాదు ముందు రేవంత్ రెడ్డి నువ్వు చంద్రబాబు నాయుడు దర్శకత్వంలో ఆయన సూచనల మేరకు పనిచేస్తున్నవా లేదా నువ్వు మొదలు ఓట్టు పెట్టుకో అని అన్నారు.

ప్రజాస్వామ్య విలువలపై విద్యార్థులకు పాఠాలు!





జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు కలెక్టర్ సత్య శారద ప్రశంసాపత్రాల ప్రదానం

వరంగల్, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్)

విద్యార్థుల్లో ఓటు హక్కు, ఎన్నికల ప్రక్రియ, ప్రజాస్వామ్య విలువలు, పౌర బాధ్యతలపై అవగాహన పెంపొందించేందుకు భారత ఎన్నికల సంఘం, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో శనివారం జిల్లాస్థాయి వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. పాఠశాల, నియోజకవర్గ స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనగా, వివిధ పాఠశాలలకు చెందిన 25 మంది వ్యాసరచనలో, 21 మంది క్విజ్ పోటీల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రశంసాపత్రాలు అందజేశారు. జిల్లాస్థాయిలో మొదటి పది స్థానాల్లో నిలిచిన ప్రతిభావంతులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే రాజ్యాంగ విలువలు, ఓటు హక్కు ప్రాధాన్యత, ఎన్నికల వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని, ప్రజాస్వామ్య పరిరక్షణలో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో పౌర చైతన్యం, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు గణేష్, కిషోర్ కుమార్, నర్సంపేట ఆర్డీఓ ఉమారాణి, రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా నోడల్ అధికారి, నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు రవికి సీపీఐ నేతల పరామర్శ

త్వరగా కోలుకుని తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలి..
ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న నాయకులు

నల్లబెల్లి, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్)


ప్రమాదవశాత్తు చేయి విరిగి విశ్రాంతి తీసుకుంటున్న 'మన విశ్వం' రిపోర్టర్ మూడు రవిని శనివారం సీపీఐ నాయకులు పరామర్శించారు. సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చింతకింది కుమారస్వామి, మండల కార్యదర్శి పరికి కోర్నేలు తదితరులు రవి నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రవి త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి ప్రజాక్షేత్రంలో తన పాత్రికేయ విధులను కొనసాగించాలని ఆకాంక్షించారు. ఆయనకు పార్టీ నాయకుల అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు వైనాల జంపయ్య, సామాల లక్ష్మీనారాయణ, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



పింఛన్ల మంజూరులో ఇష్టారాజ్యమా? అర్హులకు అన్యాయం.. అనర్హులకు వరమా?

వికలాంగులు, ఒంటరి మహిళల పింఛన్లపై ఆరోపణలు.. అధికారుల, రాజకీయ నాయకుల బంధువులకు ఎలా?
ఒకే ఇంట్లో ఇద్దరికి పింఛన్లపై ప్రశ్నలు.. ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి!

హైద్రాబాద్, 21 నవంబర్ 2026 (జై భీమ్ న్యూస్)



తెలంగాణ రాష్ట్రంలో నూతన పింఛన్ల మంజూరు ప్రక్రియపై ప్రజల్లో పలు అనుమానాలు నెలకొన్నాయి. అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు తదితర వర్గాల ప్రజలు పింఛన్ల కోసం ఎదురుచూస్తుండగా, పింఛన్ల ఎంపిక ప్రక్రియలో పారదర్శకత పాటిస్తున్నారా? నిజమైన అర్హులకు న్యాయం జరుగుతోందా? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం చేయూత పింఛన్ల కింద కొత్తగా లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియ చేపట్టనున్న నేపథ్యంలో గతంలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ పింఛన్లు మంజూరు కాని వారు, వివిధ కారణాలతో దరఖాస్తు చేసుకోలేకపోయిన వారు ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు. కొత్త పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ ఎప్పుడు ప్రారంభమవుతుంది? ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారికి పింఛన్లు ఎప్పుడు మంజూరు చేస్తారు? అర్హత ఉన్నప్పటికీ గతంలో దరఖాస్తు చేసుకోని వారికి మరో అవకాశం కల్పిస్తారా? అనే ప్రశ్నలు ప్రజల్లో నెలకొన్నాయి. వృద్ధాప్య పింఛన్లకు కనీస వయస్సు ఎంత? వితంతు, వికలాంగులు, ఒంటరి మహిళల పింఛన్లకు సంబంధించి అర్హతలు ఏమిటి? ఆదాయ పరిమితులు ఏమైనా ఉన్నాయా? కుటుంబ ఆర్థిక పరిస్థితిని ఏ విధంగా పరిశీలిస్తారు? పింఛన్ పొందేందుకు అవసరమైన పత్రాలు ఏవి? అనే అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన సమాచారం అందించాలని పలువురు కోరుతున్నారు. గ్రామపంచాయతీలు, మండల కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తారా? ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తారా? ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తారా? దరఖాస్తు చేసుకున్న అనంతరం పరిశీలన ప్రక్రియ ఎంతకాలంలో పూర్తవుతుంది? పింఛన్ మంజూరైనట్లు లబ్ధిదారులకు ఏ విధంగా సమాచారం అందిస్తారు? అనే వివరాలను వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు. వికలాంగులు, ఒంటరి మహిళలకు మంజూరయ్యే పింఛన్ల విషయంలో కూడా పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిజమైన అర్హులైన వికలాంగులు, ఒంటరి మహిళలు దరఖాస్తు చేసుకున్నప్పటికీ కొందరికి పింఛన్లు మంజూరు కాకపోవడం, మరికొందరికి పింఛన్లు అందుతున్నాయనే నేపథ్యంలో ఎంపిక ప్రక్రియపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. వికలాంగుల పింఛన్ల మంజూరులో వైకల్య శాతం, వైద్య ధ్రువీకరణ పత్రాలు, ఇతర అర్హతలను అధికారులు కచ్చితంగా పరిశీలిస్తున్నారా? వైద్యుల ధ్రువీకరణ ఆధారంగా మాత్రమే పింఛన్లు మంజూరు చేస్తున్నారా? క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి నిజమైన వికలాంగులను గుర్తిస్తున్నారా? అనే అంశాలపై స్పష్టత అవసరమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఒంటరి మహిళల పింఛన్ల మంజూరులో కూడా కుటుంబ పరిస్థితులు, ఆదాయం, ఇతర ఆధారాలను పరిశీలిస్తున్నారా? అర్హత ఉన్నప్పటికీ పింఛన్ అందని మహిళలకు మరో అవకాశం కల్పిస్తారా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అర్హులైన మహిళలకు పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలని, అనర్హులకు పింఛన్లు మంజూరవుతున్నాయనే ఆరోపణలు ఉంటే వాటిపై విచారణ చేపట్టి వాస్తవాలను వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు. పింఛన్ల అర్హతల విషయంలో మరికొన్ని ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు, వారి కుటుంబ సభ్యులు లేదా బంధువులకు పింఛన్లు మంజూరవుతున్నాయా? అర్హతలు ఉన్నప్పటికీ సాధారణ పేదలకు పింఛన్లు మంజూరు కాకుండా పలుకుబడి ఉన్నవారికి ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణల్లో వాస్తవమెంత? అనే అంశాలపై ప్రజలు స్పష్టత కోరుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తున్నవారు, వ్యాపారాలు నిర్వహిస్తున్నవారు పింఛన్లకు ఎలా అర్హత పొందుతున్నారు? వారి ఆదాయం, ఆస్తులు, కుటుంబ ఆర్థిక పరిస్థితులను పరిశీలించి పింఛన్లు మంజూరు చేస్తున్నారా? అనే ప్రశ్నలు కూడా చర్చనీయాంశంగా మారుతున్నాయి. పింఛన్ల అర్హతల విషయంలో ప్రభుత్వం రూపొందించిన నిబంధనలు అందరికీ ఒకే విధంగా అమలు చేయాలని, పలుకుబడి, రాజకీయ సిఫార్సులు, అధికారుల పరిచయాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా నిజమైన అర్హులను గుర్తించాలని ప్రజలు కోరుతున్నారు. ఒకే కుటుంబంలో భార్యాభర్తలిద్దరికీ పింఛన్లు అందుతున్న సందర్భాలు ఉంటే వాటి వెనుక ఉన్న అర్హతలు ఏమిటి? కుటుంబంలో ఒకరికి పింఛన్ వస్తున్నప్పుడు మరొకరికి కూడా పింఛన్ మంజూరు చేయడానికి నిబంధనలు ఏమిటి? ఇద్దరికీ వేర్వేరు అర్హతలు ఉన్నప్పటికీ కుటుంబ ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకుంటారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఒకే ఇంట్లో ఇద్దరికి పింఛన్లు మంజూరు చేసే విషయంలో ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు. కుటుంబ వివరాలు, ఆదాయం, ఇతర సంక్షేమ పథకాల లబ్ధి, అర్హతలను పరిశీలించి పింఛన్లు మంజూరు చేస్తున్నారా? అనే అంశంపై అధికారులు వివరాలు వెల్లడించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకుని పెండింగ్‌లో ఉన్న వారి పరిస్థితి ఏమిటి? క్షేత్రస్థాయి విచారణ పూర్తయినప్పటికీ పింఛన్లు మంజూరు కాని వారి దరఖాస్తులను మళ్లీ పరిశీలిస్తారా? పత్రాలు సరిగా లేకపోవడం, ఇతర సాంకేతిక కారణాలతో తిరస్కరించిన దరఖాస్తులకు మరో అవకాశం కల్పిస్తారా? అనే ప్రశ్నలు ప్రజల్లో నెలకొన్నాయి. గతంలో దరఖాస్తు చేసుకుని పింఛన్ మంజూరు కాని వారికి దరఖాస్తు స్థితిని తెలుసుకునే అవకాశం కల్పించాలని, తిరస్కరణకు కారణాలను తెలియజేయాలని, అర్హులైన వారికి అప్పీల్ చేసుకునే అవకాశం ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. వివిధ కారణాలతో గతంలో దరఖాస్తు చేసుకోలేకపోయిన అర్హులైన వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. కొత్తగా దరఖాస్తులు స్వీకరించే తేదీలు, అవసరమైన పత్రాలు, దరఖాస్తు విధానం, ఎంపిక ప్రక్రియను ముందుగానే ప్రకటించాలని కోరుతున్నారు. పింఛన్ మంజూరు కాని వారు ఎక్కడ ఫిర్యాదు చేయాలి? అర్హత ఉన్నప్పటికీ జాబితాలో పేరు లేకపోతే ఏ అధికారిని సంప్రదించాలి? గ్రామస్థాయిలో ఫిర్యాదులను స్వీకరించే వ్యవస్థ ఉందా? అనే వివరాలను ప్రభుత్వం వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు. నూతన పింఛన్ల ఎంపిక ప్రక్రియలో పారదర్శకత పాటించి అర్హులైన నిరుపేదలకు న్యాయం చేయాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పింఛన్ల ఎంపికలో ఎలాంటి వివక్ష, రాజకీయ జోక్యం లేకుండా నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని, అనర్హులకు పింఛన్లు మంజూరు అయితే వాటిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. వికలాంగులు, ఒంటరి మహిళల పింఛన్ల మంజూరులో ఎదురవుతున్న అనుమానాలు, ఆరోపణలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి వాస్తవాలను వెల్లడించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అర్హతలు ఉన్నప్పటికీ పింఛన్లు అందని వారిని గుర్తించి న్యాయం చేయాలని, అనర్హులకు పింఛన్లు అందుతున్నాయనే ఆరోపణలు ఉంటే వాటిపై సమగ్ర పరిశీలన జరపాలని కోరుతున్నారు. నూతన పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం త్వరలో స్పష్టమైన ప్రకటన విడుదల చేసి పింఛన్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు. పింఛన్ల అర్హతలపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేసి, దరఖాస్తుల స్వీకరణ నుంచి లబ్ధిదారుల ఎంపిక వరకు పారదర్శకంగా వ్యవహరించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు. నిజమైన అర్హులకు పింఛన్లు అందుతున్నాయా? అనర్హులకు మంజూరవుతున్నాయనే ఆరోపణల్లో వాస్తవమెంత? కొత్త పింఛన్ల కోసం మరోసారి దరఖాస్తుల స్వీకరణ చేపడతారా? వికలాంగులు, ఒంటరి మహిళల పింఛన్ల ఎంపికలో పారదర్శకత పాటిస్తున్నారా? ఒకే కుటుంబంలో ఇద్దరికి పింఛన్లు మంజూరు చేయడానికి నిబంధనలు ఏమిటి? ఈ ప్రశ్నలకు ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

ఇందిరమ్మ బీమా పథకంపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి!

అర్హులైన కుటుంబాలకు
రూ.5 లక్షల జీవిత బీమా భరోసా
నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు ఆదేశం
ఏనుగులగడ్డలో నమోదు శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, కమిషనర్ వెంకన్న


హనుమకొండ, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్):

అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లబ్ధిదారుల నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. అర్హులైన వారందరికీ పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.శనివారం జీడబ్ల్యూఎంసీ 9వ డివిజన్ పరిధిలోని ఏనుగులగడ్డ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన నమోదు శిబిరాన్ని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్నతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నమోదు ప్రక్రియను, లబ్ధిదారుల వివరాల సేకరణ తీరును సమీక్షించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బీమా భరోసా పొందాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంతో కిక్కిరిసిన కాకినాడ ప్రధాన రహదారులు

సామాన్య ప్రజలకు, అంబులెన్స్‌లకు దారి కష్టమేనా?





కాకినాడ జై భీమ్ న్యూస్ :

కార్పొరేషన్ ఎన్నికల పుణ్యమా అంటూ కాకినాడ నగరంలోని ప్రధాన రహదారులు రాజకీయ పార్టీల ప్రచారాలతో కిక్కిరిసిపోతున్నాయి. ముఖ్యంగా మెయిన్ రోడ్డు, సినిమా రోడ్డు, దేవాలయం వీధుల్లో ఎన్నికల ప్రచారాలు, ర్యాలీలు, కార్యకర్తల గుంపులతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఇప్పటికే ఇరుకుగా ఉన్న ఈ రహదారులపై రాజకీయ పార్టీల ప్రచార కార్యక్రమాల కారణంగా సామాన్య ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వెళ్లాల్సిన అంబులెన్స్‌లకు సైతం సులభంగా దారి లభించని పరిస్థితులు ఏర్పడుతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఎన్నికల ప్రచారం ప్రజాస్వామ్యంలో భాగమే అయినప్పటికీ, ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగించకుండా నిర్వహించాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలపై ఉంది. ముఖ్యంగా అంబులెన్స్‌లకు ఎలాంటి పరిస్థితుల్లోనూ దారి నిరోధించకుండా చూడాలి. ఎన్నికలు వస్తుంటాయి.. పోతుంటాయి.. కానీ ప్రజల ప్రాణాలు, ప్రజల ఇబ్బందులు ముఖ్యం కాదా? రాజకీయ పార్టీలు, ఎన్నికల అధికారులు, పోలీసు యంత్రాంగం స్పందించి ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు.

రూ.5 లక్షల బీమా భరోసా..

అర్హులైన కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలి!
సోమవారం నుంచి జీడబ్ల్యూఎంసీ పరిధిలోని అన్ని డివిజన్లలో నమోదు ప్రారంభం
18-59 ఏళ్ల తెల్ల రేషన్ కార్డుదారులకు అవకాశం..
ప్రీమియం చెల్లించేది ప్రభుత్వమే



వరంగల్, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్)

అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న సూచించారు. అర్హులైన ఒక్క కుటుంబం కూడా ఈ పథకం ద్వారా లభించే ఆర్థిక భరోసాను కోల్పోకుండా నమోదు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.శనివారం వరంగల్‌లోని ఉర్సు కరీమాబాద్ 40వ డివిజన్ కమ్యూనిటీ రిసోర్స్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన నమోదు కేంద్రాన్ని కమిషనర్ సందర్శించి, లబ్ధిదారుల వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించారు. జీడబ్ల్యూఎంసీ పరిధిలోని కొన్ని డివిజన్లలో ఇప్పటికే నమోదు ప్రారంభించామని, నవంబర్ 23, సోమవారం నుంచి అన్ని డివిజన్లలోని సంబంధిత కేంద్రాల్లో నమోదు అందుబాటులోకి వస్తుందని వెల్లడించారు.

18 నుంచి 59 ఏళ్ల వారికి అర్హత

18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగి, తెల్ల రేషన్ కార్డు ఉన్నవారు ఈ పథకానికి అర్హులని కమిషనర్ తెలిపారు. ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే రూ.5 లక్షల బీమా రక్షణ వర్తిస్తుందని స్పష్టం చేశారు. అర్హులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డుతో పాటు కుటుంబ సభ్యుల ఆధార్ వివరాలను తీసుకుని సంబంధిత డివిజన్ నమోదు కేంద్రాల్లో సమర్పించాలని సూచించారు.

కుటుంబానికి ఆర్థిక భరోసా

కుటుంబానికి ఆర్థిక ఆధారంగా ఉన్న వ్యక్తి అనుకోని పరిస్థితుల్లో మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోకుండా భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని వెంకన్న వివరించారు. బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకుని ప్రభుత్వ బీమా రక్షణను పొందాలని కోరారు.ఈ పర్యటనలో డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, రెవెన్యూ అధికారి శ్రీనివాస్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో వైభవంగా కైశిక ద్వాదశి ఆస్థానం

తిరుమల : కైశిక ద్వాదశి పర్వదినం సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో శనివారం కైశిక ద్వాదశి ఆస్థానం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా వేకువ ఝామున 4.30 నుంచి 5.45 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ఉగ్రశ్రీనివాసమూర్తి ఆలయ మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. వేంకటతురైవార్, స్నపనబేరంగా పిలిచే ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా ఒక్క కైశిక ద్వాదశి రోజు మాత్రమే సూర్యోదయానికి ముందు మాడవీధులలో ఊరేగిస్తారు. అనంతరం స్వామి, అమ్మవార్లను బంగారువాకిలి చెంత వేంచేపు చేసి అర్చకులు పురాణ పఠనంతో కైశిక ద్వాదశి ఆస్థానాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ సాధికారిక మండలి చైర్మన్, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, జేఈవో డాక్టర్ శరత్, సీవీఎస్వో మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

ప్రభుత్వ కళాశాలల అభివృద్ధికి నిధుల భరోసా!





రూ.20 లక్షలతో నిర్మించిన సెమినార్ హాల్ ప్రారంభం..
విద్యార్థుల భవిష్యత్తుకు మెరుగైన వసతులు కల్పిస్తాం : ఎమ్మెల్యే నాయిని
ఉన్నత లక్ష్యాలతో ఎదిగి సమాజానికి సేవ చేయాలి : ఎంపీ కడియం కావ్య

హనుమకొండ, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్)

ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేసి విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన సెమినార్ హాల్‌ను శనివారం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాల అభివృద్ధికి అదనపు తరగతి గదులు, విద్యార్థినుల వసతి గృహం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధుల కోసం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదవాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యమివ్వాలని సూచించారు. కాకతీయ విశ్వవిద్యాలయం, ప్రభుత్వ కళాశాలల అభివృద్ధికి పీఎం ఉషా, రూసా పథకాల ద్వారా నిధులు సాధించేందుకు కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ప్రయత్నిస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివి ఉన్నత స్థాయికి చేరుకున్న విద్యార్థులు తమ అనుభవాన్ని, సమయాన్ని పేద విద్యార్థులకు అందించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

విద్యార్థులు లక్ష్యసాధనపై దృష్టి సారించాలి.. పక్కదారి పట్టొద్దు!

విద్యతోనే పేదరికం నుంచి విముక్తి.. ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి
కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పీఎం ఉషా నిధుల కోసం కృషి చేస్తా
ఎంపీ డాక్టర్ కడియం కావ్య



హనుమకొండ, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్)

విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుతూ తమ లక్ష్యాలను సాధించాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు. విద్యతోనే పేదరికాన్ని అధిగమించి ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, డ్రగ్స్, సోషల్ మీడియా వ్యసనాలకు దూరంగా ఉంటూ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు.హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జిజ్ఞాస 2025--26 రాష్ట్రస్థాయి బహుమతుల ప్రదానోత్సవంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి ఎంపీ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీ పరీక్షల సన్నద్ధత, మానసిక ఆరోగ్యం, ఆర్థిక స్వావలంబనపై దిశానిర్దేశం చేశారు.కాకతీయ విశ్వవిద్యాలయం, ప్రభుత్వ కళాశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పీఎం ఉషా నిధులు మంజూరయ్యేలా కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఉన్నత స్థాయికి చేరుకున్న విద్యార్థులు పేద విద్యార్థులకు సహాయం చేస్తూ సమాజానికి సేవ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, ప్రొఫెసర్ చంద్రమౌళి, అధ్యాపకులు, జిజ్ఞాస కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కలలు కనడం కాదు.. పరీక్షను ఎదుర్కొనే వ్యూహమే విజయానికి బాట!

పోటీ పరీక్షల్లో సమయపాలన, పరీక్షా వ్యూహాలే కీలకం
కేయూ రిజిస్ట్రార్ ఆచార్య డాక్టర్ వి రామచంద్రం





కేయూ క్యాంపస్, 21 నవంబర్ (జై భీమ్ న్యూస్)

పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే కేవలం పుస్తక పరిజ్ఞానం ఉంటే సరిపోదని, ప్రణాళికాబద్ధమైన సన్నద్ధత, సమయపాలన, సరైన పరీక్షా వ్యూహాలు అవసరమని కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అన్నారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టడీస్ సెంటర్, సమీక్ష ఐఏఎస్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగార్థుల కోసం విశ్వవిద్యాలయ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ కార్యాలయ ప్రాంగణంలోని కౌన్సెలింగ్ హాల్‌లో నిర్వహించిన గ్రాండ్ టెస్ట్‌ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా అభ్యర్థులు మాక్ టెస్ట్ ఫలితాల ఆధారంగా తమ బలాలు, బలహీనతలను విశ్లేషించుకుని రాబోయే ఆదివారం జరగనున్న పరీక్షలకు మరింత సమర్థవంతంగా సిద్ధం కావాలని సూచించారు. అంబేద్కర్ స్టడీస్ సెంటర్ అందిస్తున్న మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకుని లక్ష్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు.ఈ పరీక్షకు సుమారు 300 మంది అభ్యర్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో సమీక్ష ఐఏఎస్ అకాడమీ ప్రతినిధులు, స్టడీస్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయితీ పోరుకు సర్పంచ్ అభ్యర్థుల పోటాపోటి

అరకులోయ, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్):

రాష్ట్రంలో తుది మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది.గురువారం రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేశారు. స్థానిక సంస్థ గత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా అరకు వేలి మండల పరిధి పంచాయతీల్లో ఎన్నికల వేడి మొదలైంది.మండలంలోని శరగం పంచాయతీ లో (ఆశావాహులు)సర్పంచ్ అభ్యర్థులు నువ్వా నేనా అంటూ సమరానికి సిద్దమవుతున్నారు.పంచాయతి లో 9 మంది ఆశావాహులు సర్పంచ్ పోటీ కు పావులు కదుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.సర్పంచ్ పదవి ఎవరికి దక్కుతుందోనన్న ఉత్కంఠ అటూ ఆశావాహుల్లో ఇటు పంచాయతీ ప్రజల్లో నెలకొంది.ఎవరికి వారు గట్టి పోటీ ఇస్తున్నారని తెలుస్తోంది.ఇప్పట్నుంచే తమ వ్యూహాలకు పదును పెడుతు రహస్యం గా సమావేశాలు , మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం.కొందరు ఆశావాహులు పార్టీ నాయకులు కార్యకర్తల మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తుంటే మరి కొందరు తమ సొంత ఎజెండా ను నమ్ముకొని బరిలోకి దిగుతున్నారు.అలాగే పెద్దల సహకారం ముఖ్యంగా యువతపై ప్రత్యేక దృష్టి పెడుతు మద్దతు కావాలని అభ్యర్థిస్తున్నారు.గెలుపే లక్ష్యంగా చేసుకొని ప్రజల మద్దతును కూడగట్టేందుకు ఇప్పటి నుంచే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. పంచాయతీలో 14 గ్రామాలు ఉన్నాయి,ఏ గ్రామం ఎవరి వైపు మద్దతు ఇస్తుందో సర్పంచ్ పదవి ఎవరికి వరిస్తుందో ఆసక్తికరంగా మారింది.మమ్మల్ని ఒక్క అవకాశం ఇవ్వండి మీకు అందుబాటులో ఉంటూ పంచాయతీ ను అభివృద్ధి చేస్తామని హామీలు ఇస్తున్నారు.మీకు ఏ సమస్య ఉన్న పరిష్కారం చూపుతామంటు భరోసా ఇస్తున్నారు.

అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి


ఇందిరమ్మ బీమాకు ఈ పత్రాలు తప్పనిసరి!
తెల్ల రేషన్ కార్డు ఉన్న 18-59 ఏళ్ల కుటుంబ పోషకులకు అవకాశం
రేషన్ కార్డు, ఆధార్, మొబైల్ నంబర్‌తో నమోదు చేసుకోవాలి : మడికొండ బ్రదర్స్



పరకాల, 21 నవంబర్ (జై భీమ్ న్యూస్)

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి తెల్ల రేషన్ కార్డు కలిగి, కుటుంబ పోషకుడి వయస్సు 18 నుంచి 59 ఏళ్ల మధ్య ఉన్న కుటుంబాలు అర్హులని తెలిపారు. దరఖాస్తు చేసుకునే సమయంలో రేషన్ కార్డు, ఆధార్ కార్డు, మొబైల్ నంబర్ తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి నిరుపేద కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి జరుగుతోందని పేర్కొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రారంభించిన సర్పంచ్ శంకర్ నాయక్



వికారాబాద్ జిల్లా, 21 నవంబర్ (జై భీమ్ న్యూస్)

వికారాబాద్ జిల్లా దోమ మండలం గోన్యా నాయక్ తండా గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని గ్రామ సర్పంచ్ శంకర్ నాయక్ శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ హరి నాయక్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ గౌడ్, మైలారం పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ప్రతి కుటుంబానికి అండగా ఇందిరమ్మ బీమా!

అర్హులైన కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ
పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి : కలెక్టర్ సత్య శారద






వరంగల్, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్)

కుటుంబానికి ఆర్థిక ఆధారంగా ఉన్న వ్యక్తి అనుకోని పరిస్థితుల్లో మరణిస్తే ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా భరోసా కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రధాన లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శనివారం నర్సంపేట మండలం రామారం గ్రామంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం అందిస్తామని తెలిపారు. కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ పథకం నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీ, పట్టణ వార్డులో నమోదు కేంద్రాలు ఏర్పాటు చేసి, కుటుంబానికి చెందిన ఒక సంపాదించే వ్యక్తిని గుర్తించి నమోదు చేయాలని సూచించారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన వారు అర్హులని, నవంబర్ 19 నుంచి డిసెంబర్ 18 వరకు నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. ఆధార్, రేషన్ కార్డు, మొబైల్ నంబర్ వివరాలను పరిశీలించి, నామినీ వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీపీవో కల్పన, జడ్పీ సీఈవో వసంత, ఆర్డీవో ఉమారాణి, ఎంపీడీవో శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్హులైన ఓటర్లెవరూ ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలి





షిఫ్టెడ్, ఆబ్సెంట్ ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించాలి: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

హన్మకొండ, 21 నవంబర్ 2026(జై భీమ్ న్యూస్)

అర్హులైన ఓటర్లెవరూ ఓటు హక్కును కోల్పోకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా షిఫ్టెడ్ (నివాసం మారిన), ఆబ్సెంట్ (అందుబాటులో లేని) ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. శనివారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, సహాయ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులతో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఇతర అధికారులతో కలిసి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, షిఫ్టెడ్, ఆబ్సెంట్ ఓటర్ల విషయంలో బూత్ స్థాయి అధికారులు ఎన్యుమరేషన్ ఫారాలతో పాటు మరోసారి క్షేత్రస్థాయికి వెళ్లి సంబంధిత ఓటర్ల వివరాలను పరిశీలించాలని ఆదేశించారు. అర్హులైన ఓటర్లు ఎవరూ ఓటు హక్కును కోల్పోకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటు హక్కు పునరుద్ధరణకు లభించిన అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా రాజకీయ పార్టీలు, మీడియా, బూత్ స్థాయి ఏజెంట్లు, బూత్ స్థాయి అధికారుల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఇప్పటికే ప్రచారం చేసినప్పటికీ దరఖాస్తు చేసుకోకుండా మిగిలిపోయిన అర్హులైన ఓటర్లను గుర్తించి వారికి మరోసారి అవగాహన కల్పించాలని తెలిపారు. ఏఎస్‌డీడీ జాబితాలో ఉన్నప్పటికీ నివాసం మారని వారు ఎన్యుమరేషన్ ఫారంతో పాటు గతంలో ఎన్యుమరేషన్ ఫారం సమర్పించకపోవడానికి గల కారణాలను అనెక్సర్-బి ద్వారా సమర్పించాలని వివరించారు. నివాసం మారిన వారు ఎన్యుమరేషన్ ఫారంతో పాటు అనెక్సర్-సి సమర్పించాలని సూచించారు. ఈ ప్రక్రియపై సహాయ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, బూత్ స్థాయి అధికారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ, జిల్లాలో ఏఎస్‌డీడీ జాబితాలో ఉన్న లక్ష మంది ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను బీఎల్‌ఓల ద్వారా ఇంటింటికి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు ఓటరు జాబితా నుంచి తమ ఓటు తొలగించబడిందని ఎలాంటి ఫిర్యాదులు అందలేదని పేర్కొన్నారు. ఒకవేళ అలాంటి వారు ఉన్నట్లయితే బీఎల్‌ఓల ద్వారా తిరిగి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేందుకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించినట్లు తెలిపారు. ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవడంపై జిల్లాలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ రవి, హనుమకొండ ఆర్డీఓ వెంకటేష్, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహణ

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి - ప్రొఫెసర్ డాక్టర్ రామరాజు

హసన్‌పర్తి, 21 నవంబర్ 2026(జై భీమ్ న్యూస్)




హసన్‌పర్తి మండలంలోని టీజీఆర్ఎస్ (బాలికల) పాఠశాలలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ పరీక్షకు మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన దాదాపు 120 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్ఐటీ వరంగల్ బయోటెక్నాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ రామరాజు, మండల విద్యాధికారి ఏ. శ్రీనివాస్ హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపల్‌తో పాటు వివిధ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ రామరాజు మాట్లాడుతూ విద్యార్థులు తమ చుట్టూ జరుగుతున్న మార్పులను నిశితంగా గమనిస్తూ, వాటి వెనుక ఉన్న శాస్త్రీయ కారణాలను పరిశోధించి తెలుసుకోవాలని సూచించారు. నిత్యజీవితంలో బయోటెక్నాలజీ ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరిస్తూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పట్ల అవగాహన కల్పించారు. మండల విద్యాధికారి ఏ. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు మూఢనమ్మకాలను విడనాడి, సైన్స్ పట్ల ఆసక్తి, జిజ్ఞాసను పెంపొందించుకోవాలని సూచించారు. శాస్త్రీయ పరిజ్ఞానాన్ని నిత్యజీవితంలో అన్వయించుకోవాలని తెలిపారు. తెలంగాణ విద్యావిధానం, జపాన్ విద్యావిధానాల మధ్య ఉన్న పోలికలను వివరిస్తూ జపాన్ విద్యావిధానంలోని క్రమశిక్షణ, సమయపాలన, స్వీయ నిర్వహణ వంటి మంచి లక్షణాలను విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. మండల ఇన్‌చార్జి డాక్టర్ ఎం. సారంగపాణి మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాలని, ప్రతి అంశాన్ని విశ్లేషణాత్మకంగా ఆలోచించే అలవాటు చేసుకోవాలని అన్నారు. నేటి బాలలే రేపటి భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో ప్రథమ స్థానంలో జెడ్పీహెచ్ఎస్ సీతంపేట, టీజీఆర్ఎస్ (బాలికలు) హసన్‌పర్తి, గ్రీన్‌వుడ్ హైస్కూల్ నిలిచాయి. ద్వితీయ స్థానంలో జెడ్పీహెచ్ఎస్ భీమారం, టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ (జూనియర్ కళాశాల) సుబ్బయ్యపల్లి, ఆర్బిట్ ఈ-టెక్నో స్కూల్ నిలిచాయి. తృతీయ స్థానంలో జెడ్పీహెచ్ఎస్ వంగపాడు, ఎంవీపీ తిమ్మాపూర్, సాకేత్ హైస్కూల్ నిలిచాయి. పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల జేవీవీ కోఆర్డినేటర్లు నాగరాజు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడినట్లు మండల ఇన్‌చార్జి డాక్టర్ ఎం. సారంగపాణి తెలిపారు.

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయం : మంత్రి పొన్నం

హైదరాబాద్ం, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్):

మినిస్టర్ క్వార్టర్స్‌లోని మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.కమిటీ చైర్మన్ కే. కేశవరావు , ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం , మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ , మోతే శోభన్ రెడ్డి , శ్యాం మోహన్ సమావేశంలో పాల్గొన్నారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కోసం ఇప్పటికే వివిధ యూనివర్సిటీల ఉద్యమకారులు, కళాకారులు, సబ్బండ వర్గాలతో జరిపిన సంప్రదింపులు, ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాలు, పనుల పురోగతిని సమీక్షించాం. గుర్తింపు ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించామని అన్నారు. ఉద్యమకారుల వివరాల నమోదు, గుర్తింపు ప్రక్రియ కోసం ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక వెబ్‌సైట్ ప్రస్తుత స్థితిని సమీక్షించి, వీలైనంత త్వరగా వెబ్‌సైట్‌ను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించాం. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు తగిన గుర్తింపు కల్పించడమే మా లక్ష్యం. ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు కమిటీ తరఫున అన్ని విధాలుగా కృషి చేస్తాం. వెబ్‌సైట్ ఏర్పాటుపై తదుపరి పురోగతిని త్వరలోనే సమీక్షించి, ప్రారంభ తేదీతో పాటు తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని అన్నారు.

వితంతు పింఛన్ మంజూరుకు రూ.10 వేల లంచం.. ఏసీబీ వలలో పంచాయతీ కార్యదర్శి



కరీంనగర్, 21 నవంబర్ 2026(జై భీమ్ న్యూస్)

వితంతు పింఛన్ మంజూరు చేసేందుకు రూ.10 వేల లంచం డిమాండ్ చేసి తీసుకుంటున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం లక్ష్మీపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి లావుద్య చవన్ లాల్‌ను ఏసీబీ అధికారులు ట్రాప్ చేసి పట్టుకున్నారు. వితంతు పింఛన్ మంజూరు చేయడానికి ఓ వ్యక్తి నుంచి కార్యదర్శి రూ.10,000 లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో అధికారులు పక్కా ప్రణాళిక రూపొందించారు. లంచం తీసుకుంటున్న సమయంలో కరీంనగర్ ఏసీబీ రేంజ్ అధికారులు దాడి చేసి కార్యదర్శిని పట్టుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఏసీబీ అధికారులు తదుపరి విచారణ చేపట్టారు. లంచం తీసుకున్న ప్రభుత్వ ఉద్యోగిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం.

టీఎస్ ఒలింపియాడ్, ఎడ్‌టాక్ పోటీల్లో భీమారం విద్యార్థుల ప్రతిభ

హసన్‌పర్తి మండల స్థాయిలో ప్రథమ స్థానాలు.. జిల్లా స్థాయి పోటీలకు నలుగురు విద్యార్థుల ఎంపిక





హసన్‌పర్తి, 21 నవంబర్ 2026(జై భీమ్ న్యూస్)

మండల స్థాయిలో నిర్వహించిన టీఎస్ ఒలింపియాడ్, ఎడ్‌టాక్ పోటీల్లో భీమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాలు సాధించారు. ఈ పోటీల్లో విజయం సాధించిన నలుగురు విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. హసన్‌పర్తి మండలంలోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ భాషా ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో మండల స్థాయి టీఎస్ ఒలింపియాడ్, ఎడ్‌టాక్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో భీమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఈ. సిరి గీతిక, వి. అక్షిత, డి. పూజిత, జి. తరుణ్ తేజ్ మండల స్థాయిలో ప్రథమ స్థానాలు సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులు తమ ప్రతిభతో పాఠశాలకు మంచి పేరు తీసుకురావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. శ్రీనివాస్, ఉపాధ్యాయులు బంగారు స్వామి, మస్రత్ బేగం, తిరుపతి, సరోజ, శ్రీధర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. విజేతలను అభినందిస్తూ జిల్లా స్థాయి పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆంగ్ల భాషా నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. భీమారం పాఠశాల విద్యార్థులు భవిష్యత్తులోనూ విజయపరంపర కొనసాగించాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆకాంక్షించారు.

లోకేష్ సూచనలతో స్పందించిన అధికారులు

తిరుపతి : రైల్వేకోడూరులోని బాలికల పాఠశాల పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తతో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని మంత్రి లోకేష్ గుర్తించారు. వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని తిరుపతి కలెక్టర్‌ను కోరారు. లోకేష్ ట్వీట్‌పై స్పందించిన జిల్లా యంత్రాంగం తక్షణమే చర్యలు చేపట్టి, పాఠశాల పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించింది. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

ప్రశాంత ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు

నంద్యాల, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్):

గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో ఎన్నికల అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఎన్నికల ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు.మొదటి విడత ఎన్నికలకు తుది అభ్యర్థుల జాబితా ఖరారు చేసి, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అవసరమైన సిబ్బంది, సీసీ కెమెరాలు, వీడియోగ్రాఫర్లను కేటాయించాలని సూచించారు. పోలింగ్ ముగిసిన వెంటనే మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని తెలిపారు. ఒకే గదిలో బహుళ పోలింగ్ కేంద్రాలు ఉండే అవకాశం ఉన్నందున గదుల వారీగా సీసీ కెమెరాలు, సిబ్బంది వివరాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రెండో విడత ఎన్నికల నామినేషన్ల పరిశీలన, అప్పీళ్ల పరిష్కారాన్ని నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని, మూడో విడత నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు, నిరంతర సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల సిబ్బందికి విడతల వారీగా శిక్షణ, పోస్టల్ బ్యాలెట్ సదుపాయాలు కల్పించాలని, ఎన్నికల సామగ్రి పంపిణీకి ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

ఇంటర్ విద్య విలీన ప్రతిపాదనపై పీడీఎస్‌యూ ఆగ్రహం!

ప్రభుత్వ విద్యారంగాన్ని బలహీనపరిచే సంస్కరణలు వద్దు..
సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయంపై కాంపాటి పృథ్వీ విమర్శ

నర్సంపేట, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్)



తెలంగాణలో ఇంటర్మీడియట్ విద్యను రద్దుచేసి హైస్కూల్ విద్యలో విలీనం చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన విద్యారంగానికి, పేద విద్యార్థుల భవిష్యత్తుకు తీవ్ర నష్టం కలిగించే ప్రమాదం ఉందని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వీ విమర్శించారు. శనివారం నర్సంపేటలో బోయినపల్లి అజయ్ అధ్యక్షతన జరిగిన పీడీఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మౌలిక సదుపాయాల కొరత, ఉపాధ్యాయులు, అధ్యాపకుల ఖాళీలు, నిధుల కొరత, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వంటి సమస్యలను పరిష్కరించకుండా విద్యారంగంలో సంస్కరణల పేరుతో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణకు సమగ్ర చట్టం తీసుకురావాలని, ఎన్నికల సమయంలో విద్యారంగానికి 15 శాతం బడ్జెట్ కేటాయిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్ విద్యకు ఉన్న ప్రత్యేకతను తొలగించడం, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను బలహీనపరచడం, అధ్యాపకులు, ఉద్యోగుల భద్రతను ప్రశ్నార్థకం చేయడం వల్ల పేద విద్యార్థుల ఉన్నత విద్యావకాశాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. డిగ్రీలో అమలవుతున్న దోస్త్ తరహా ప్రవేశాల విధానాన్ని ఇంటర్మీడియట్‌లోనూ ప్రవేశపెట్టే అంశాన్ని పరిశీలించి కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని సూచించారు. విద్యారంగ నిపుణులు, మేధావులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థి, ప్రజాసంఘాలతో విస్తృత చర్చలు జరిపి సమగ్ర అధ్యయనం అనంతరమే సంస్కరణలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే ఐక్య విద్యార్థి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో పీడీఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. నరసింహారావు, ఉపాధ్యక్షులు పి. అనూష, డి. వినయ్, వంశీ, సహాయ కార్యదర్శి అలువాల నరేష్, జిల్లా నాయకులు కే. రాజు, విష్ణు, వికాస్, స్టీవెన్, రామ్ చరణ్, శివమణి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్ పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ చేసిన వరంగల్ సీపీ ఎన్. శ్వేత






వరంగల్, 21 నవంబర్ 2026(జై భీమ్ న్యూస్)

వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ శనివారం జఫర్‌గఢ్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సీపీకి పూల మొక్కలు అందించి స్వాగతం పలకగా, పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ ఉసిరి మొక్కను నాటారు. వార్షిక తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులు, రిజిస్టర్లు, కేసుల వివరాలను సీపీ క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి విధులు, బాధ్యతలు, పనితీరుపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా యువత గంజాయి వంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా నిరంతరం నిఘా ఉంచాలని, గంజాయి వినియోగం, విక్రయాలకు పాల్పడే వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పోలీస్ సిబ్బంది తమ వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రతిరోజూ వ్యాయామం చేయాలని, శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, వర్ధన్నపేట సీఐ వై. సంజీవరావు, జఫర్‌గఢ్ ఎస్ఐ బొల్లం వినయ్ కుమార్, వర్ధన్నపేట ఎస్ఐ బోగం ప్రవీణ్, జఫర్‌గఢ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట రైల్వే స్టేషన్‌లో రైలులో గుర్తు తెలియని వ్యక్తి మృతి

మృతుడి వివరాలు తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలి

కాజీపేట, నవంబర్ 21(జై భీమ్ క్రైమ్ న్యూస్)



కాజీపేట రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫామ్ నంబర్ 2పై ఆగి ఉన్న డోర్నకల్--కాజీపేట మెము ప్యాసింజర్ రైలులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. శనివారం తెల్లవారుజామున 1.10 గంటలకు ముందు ఏదో సమయంలో సుమారు 55 నుంచి 60 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి రైలులో మృతి చెందినట్లు పోలీసులకు సమాచారం అందింది. సమాచారం అందుకున్న హెడ్ కానిస్టేబుల్ సర్వేష్ సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు సుమారు 5.5 అడుగుల ఎత్తు, చామన ఛాయా రంగు కలిగి ఉన్నాడు. నీలం రంగు లుంగీ, లేత మెరూన్ రంగు ఫుల్ షర్ట్, లోపల నీలం రంగు టీషర్ట్ ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఎస్ఐఆర్పీ అభినవ్ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ సర్వేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడి వివరాలు లేదా ఆచూకీ తెలిసిన వారు కాజీపేట ఎస్ఐఆర్పీ అభినవ్ 87126 58609 లేదా హెడ్ కానిస్టేబుల్ సర్వేష్ 93984 06602 నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

స్నాతకోత్సవ వేళ.. కేయూలో పరిశుభ్రత, పచ్చదనంపై ప్రత్యేక దృష్టి!

క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థుల భాగస్వామ్యం..
ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలకు రిజిస్ట్రార్ రామచంద్రం ప్రశంసలు






కాకతీయ యూనివర్సిటీ, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్)

కాకతీయ విశ్వవిద్యాలయం 24వ స్నాతకోత్సవాన్ని పురస్కరించుకుని చేపట్టిన క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం శనివారం కూడా ఉత్సాహంగా కొనసాగింది. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం ఆదేశాల మేరకు విశ్వవిద్యాలయంలోని వివిధ కళాశాలలు, విభాగాలు, పరిపాలనా విభాగాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రాంగణాలు, ఉద్యానవనాలు, నడక మార్గాలు, రహదారుల పరిసరాలను శుభ్రం చేశారు. చెత్త తొలగింపుతో పాటు మొక్కల సంరక్షణ, కలుపు మొక్కల తొలగింపు, పచ్చదనం పెంపు చర్యలు చేపట్టారు. ముఖ్యంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విశ్వవిద్యాలయంలోని రెండు ప్రధాన గేట్ల వద్ద పరిశుభ్రత కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని పరిసరాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ 24వ స్నాతకోత్సవానికి హాజరయ్యే అతిథులు, పట్టభద్రులు, తల్లిదండ్రులకు పరిశుభ్రమైన, పచ్చని ఆహ్లాదకర వాతావరణం కల్పించడమే కార్యక్రమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సమష్టి కృషితో కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్న అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందించారు.

హనుమకొండ జిల్లాలో టీజీ-టెట్ ఇన్ సర్వీస్ టీచర్-II పరీక్షలకు 1,144 మంది అభ్యర్థులు

మూడు పరీక్షా కేంద్రాల్లో నవంబర్ 22న రెండు విడతల్లో పరీక్షలు
జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్

హన్మకొండ, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్):


జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం, హనుమకొండ జిల్లా
పత్రికా ప్రకటన
TG-TET In-Service Teacher-II నవంబర్, 2026 పరీక్షలను కంప్యూటర్ ఆధారిత పరీక్ష (CBT) విధానంలో ఆన్‌లైన్ ద్వారా తేదీ 22.11.2026 నాడు రెండు సెషన్లలో పరీక్షల ఉదయం 9.00 to 11.30 మరియు మధ్యాహ్నం 2.00 నుండి 4.30 నిర్వహించుటకు ఉత్తర్వులు జారీ చేయడమైనది. పరీక్షలను పర్యవేక్షించుటకు సెంటర్ లెవల్ అబ్జర్వర్లు మరియు ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులుగా నియమించడమైనది.
పరీక్ష కేంద్రం పేరు
1.Gayathri Degree & PG College Mulugu Road Hanumakonda
ఉదయం-243 & మధ్యాహ్నం-101 అభ్యర్థులు
2.Nobel Technology & Solutions, Hasanparthy
ఉదయం-100 అభ్యర్థులు
3.Ion Digital Zone, IDZ, Waddepally
ఉదయం-470 & మధ్యాహ్నం-230 అభ్యర్థులు హాజరు అవుతారు.
మొత్తం 1144 మంది ఉపాధ్యాయులు పరీక్ష హాజరు అవుతారు
గమనిక
సెషన్-1 పరీక్షకు హాజరు అయ్యే ఉపాధ్యాయులు మధ్యాహ్నం,
సెషన్-2 కు హాజరు అయ్యే ఉపాధ్యాయులు ఉదయం సెషన్ పరీక్షా కు హాజరు కావాలని, అభ్యర్థులు ఈ మార్పును గమనించగలరని తెలియచేయుచున్నది
అంతేకాకుండా, నియమించబడిన సెంటర్ లెవల్ అబ్జర్వర్లు (CLOs) మరియు ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలలో పరీక్షలను పర్యవేక్షిస్తూ, కంప్యూటర్ ఆధారిత పరీక్షలు (CBT) ఎటువంటి అవకతవకలకు ఆస్కారంకలుగకుండా, నిష్పక్షపాతంగా మరియు సజావుగా నిర్వహించబడేలా చూడవలసిందిగా ఆదేశించడమైనదని అదేవిధంగా సమావేశంలో జారీ చేయబడిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ విధులునిర్వహించవలెను అని శ్రీ LV గిరిరాజ్ గౌడ్, జిల్లా విద్యాశాఖాధికారి, హనుమకొండ గారు తెలియ చేశారు
జిల్లా విద్యాశాఖాధికారి, హనుమకొండ

హనుమకొండ జిల్లాలో టీజీ-టెట్ ఇన్ సర్వీస్ టీచర్-II నవంబర్ 2026 పరీక్షలను ఆదివారం, నవంబర్ 22న కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించనున్నారు. పరీక్షల నిర్వహణకు జిల్లాలో మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా, మొత్తం 1,144 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు రెండు విడతల్లో నిర్వహించనున్నారు. గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల, ములుగు రోడ్, హనుమకొండ పరీక్షా కేంద్రంలో ఉదయం 243 మంది, మధ్యాహ్నం 101 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. నోబెల్ టెక్నాలజీ అండ్ సొల్యూషన్స్, హసన్‌పర్తి పరీక్షా కేంద్రంలో ఉదయం 100 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. ఐయాన్ డిజిటల్ జోన్, ఐడీజెడ్, వడ్డేపల్లి పరీక్షా కేంద్రంలో ఉదయం 470 మంది, మధ్యాహ్నం 230 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణ కోసం పరీక్షా కేంద్రాల్లో సెంటర్ లెవల్ అబ్జర్వర్లు, స్వింగ్ స్క్వాడ్ సభ్యులను నియమించారు. వీరు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాల్లో పరీక్షల నిర్వహణను పర్యవేక్షించనున్నారు. పరీక్షలను ఎలాంటి ఆటంకాలు లేకుండా, నిష్పక్షపాతంగా, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్ తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలు, పరీక్ష సమయాలను ముందుగానే పరిశీలించుకొని నిర్ణీత సమయానికి కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

పౌల్ట్రీ దిగ్గజం స్నేహ ఫామ్స్‌కు ఐటీ షాక్

హైదరాబాద్, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్):

ప్రముఖ పౌల్ట్రీ, అగ్రి బిజినెస్ సంస్థ స్నేహ గ్రూప్ పై ఆదాయపు పన్ను శాఖ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మొత్తం 16 ప్రాంతాల్లో ఏకకాలంలో ఆకస్మికంగా సోదాలు చేస్తున్నారు. హైదరాబాద్, విజయవాడ సహా పలు చోట్ల ఉన్న సంస్థ కార్యాలయాలతో పాటు హైదరాబాద్ కొండాపూర్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న స్నేహ గ్రూప్ డైరెక్టర్లు రామ్ రెడ్డి డెండి, వరుణ్ రెడ్డి డెండి, స్నేహ డెండి నివాసాల్లో ఐటీ బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. 1982లో 'రామ్ రెడ్డి చికెన్ మార్కెట్'గా ప్రారంభమైన ఈ సంస్థ, 1994లో స్నేహ ఫామ్స్ గా విస్తరించి అంచెలంచెలుగా ఎదిగింది. ప్రస్తుతం ఈ గ్రూప్ పౌల్ట్రీ బ్రీడింగ్, చికెన్ ప్రాసెసింగ్, పశువుల దాణా, సఫల బ్రాండ్ పేరుతో వంట నూనెల తయారీ రంగాల్లో వ్యాపారాలు నిర్వహిస్తోంది. తెలంగాణలో గంటకు 12,000 కోళ్లను ప్రాసెస్ చేసే సామర్థ్యం గల అత్యాధునిక ఆటోమేటెడ్ ప్లాంట్‌ను ఈ సంస్థ నిర్వహిస్తోందని తెలిసిందే. 2,000 మందికి పైగా కాంట్రాక్ట్ రైతులతో కలిసి వ్యాపారం చేస్తున్న స్నేహ గ్రూప్, భారత రక్షణ సంస్థలకు (డిఫెన్స్) సైతం ఫ్రోజెన్ చికెన్ సరఫరా చేస్తోంది. అంతేకాకుండా, 2024 ఆర్థిక సంవత్సరంలో సింగ్ పౌల్ట్రీని కొనుగోలు చేసిన ఈ సంస్థలో పెట్టుబడులు పెట్టేందుకు జపాన్‌కు చెందిన దిగ్గజ కంపెనీ మిట్సుయి ఉ కో కూడా ఆసక్తి చూపింది. సంస్థ లావాదేవీలు, లెక్కల్లో అవకతవకలు ఉన్నాయన్న సమాచారంతో ఐటీ శాఖ రంగంలోకి దిగి ఆకస్మిక తనిఖీలు చేపట్టింది.

ఓవైసీ వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ నేతల ఆందోళన

సికింద్రాబాద్, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్):

టీపీసీసీ ఉపాధ్యక్షురాలు కోట నీలిమపై ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రసూల్ పురా కూడలి వద్ద కాంగ్రెస్ నేతలు ఆందోళనకు దిగారు. అసదుద్దీన్ ఓవైసీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రహదారిపై బైఠాయించి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రహదారిపై పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు నిరసనకు దిగి ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఉన్న ప్లకార్డులను కాల్చివేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ టీపీసీసీ ఉపాధ్యక్షురాలు గా ఉన్న కోట నీలిమ పట్ల అనుచితంగా మాట్లాడడం ఓవైసీకి తగదని అన్నారు. మహిళా నాయకురాలిపై ఇష్టం వచ్చినట్లు నోరు పారేసుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. దమ్ముంటే రాజకీయంగా సిద్ధాంత పరంగా విమర్శించాలి తప్ప వ్యక్తిగత విమర్శలకు రాజకీయాలలో తావు లేదని, వెంటనే ఆమెకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఓవైసీని డిమాండ్ చేశారు. రాజకీయ నేపథ్యం ఉన్న కోట నీలిమ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని ఓవైసీ నోటికి వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు.

సికింద్రాబాద్ టూ కరీంనగర్‌కు నమో భారత్

కరీంనగర్, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్):

ఉపాధి, విద్య, వ్యాపార అవసరాల కోసం హైదరాబాద్‌లో స్థిరపడిన ఉత్తర తెలంగాణ ప్రజలకు సొంతూళ్లకు రాకపోకలు పెద్ద సమస్యగా మారాయి. ముఖ్యంగా నగర తూర్పు ప్రాంతాలైన ఘట్‌కేసర్, చర్లపల్లి, మౌలాలి, బోడుప్పల్, తార్నాక తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల ప్రజలు స్వస్థలాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్సుల్లో ప్రయాణిస్తే అధిక ఛార్జీలు, ట్రాఫిక్ సమస్యలు వెంటాడుతుండగా.. రైళ్లలో వెళ్లాలంటే గంటల తరబడి సమయం వెచ్చించాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ నుంచి పెద్దపల్లి, కాజీపేట మీదుగా కరీంనగర్‌కు నమో భారత్ ర్యాపిడ్ రైలు లేదా మెము రైలు ప్రవేశపెట్టాలనే డిమాండ్ పెరుగుతోంది. ప్రయాణికుల సంఘాల ప్రతినిధులు సైతం ఈ ప్రతిపాదనను ముందుకు తెస్తున్నారు. ఈ మార్గంలో వేగవంతమైన రైలు సేవలు అందుబాటులోకి వస్తే హైదరాబాద్‌లో నివసించే ఉత్తర తెలంగాణ ప్రజలకు ప్రయాణ కష్టాలు గణనీయంగా తగ్గుతాయని అభిప్రాయపడుతున్నారు.ప్రస్తుతం హైదరాబాద్–కరీంనగర్ మధ్య ప్రయాణానికి ఆర్టీసీ బస్సులే ప్రధాన రవాణా సాధనంగా ఉన్నాయి. ప్రతి ఐదు నిమిషాలకు ఎక్స్‌ప్రెస్, డీలక్స్, రాజధాని, సూపర్ లగ్జరీ బస్సులు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రయాణానికి సుమారు నాలుగు గంటలు పడుతోంది. కనీస టికెట్ ధర రూ. 220 నుంచి ప్రారంభమవుతుండగా.. లగ్జరీ బస్సుల్లో ఛార్జీలు మరింత ఎక్కువగా ఉంటున్నాయి. పండగలు, వారాంతాల్లో ప్రయాణికుల రద్దీ పెరిగితే బస్సుల్లో సీట్లు దొరకడం కూడా కష్టంగా మారుతోంది. మరోవైపు రైలు ప్రయాణం చౌకగా ఉన్నప్పటికీ ప్రస్తుతం కరీంనగర్ నుంచి కాచిగూడకు నడుస్తున్న డెమూ ప్యాసింజర్ రైలు ప్రయాణికులకు పెద్దగా ఉపయోగపడటం లేదు. ఈ రైలు జగిత్యాల, నిజామాబాద్, కామారెడ్డి, మేడ్చల్ మీదుగా సుమారు 309 కిలోమీటర్లు చుట్టూ తిరిగి వెళ్తోంది. దీంతో గమ్యస్థానానికి చేరుకోవడానికి ఎనిమిది నుంచి తొమ్మిది గంటలు పడుతోంది. నిజామాబాద్–మేడ్చల్ మార్గంలో సింగిల్ రైల్వే లైన్ ఉండటం, గరిష్ఠ వేగపరిమితి గంటకు 110 కిలోమీటర్లుగా ఉండటం వల్ల ప్రయాణ సమయం మరింత పెరుగుతోంది. బస్సులో నాలుగు గంటల్లో చేరుకునే దూరానికి రైలులో దాదాపు రెట్టింపు సమయం వెచ్చించాల్సి వస్తోంది.కరీంనగర్ నుంచి పెద్దపల్లి, కాజీపేట మీదుగా సికింద్రాబాద్‌కు రైలు నడిపేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. పెద్దపల్లి–కాజీపేట మధ్య మూడో రైల్వే లైన్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చింది. కాజీపేట నుంచి ఘట్‌కేసర్ వరకు రెండో లైన్, ఘట్‌కేసర్ నుంచి సికింద్రాబాద్ వరకు నాలుగో రైల్వే మార్గం అందుబాటులో ఉన్నాయి. పెద్దపల్లి నుంచి సికింద్రాబాద్ వరకు రైళ్లు గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే సామర్థ్యం ఉంది. కరీంనగర్–పెద్దపల్లి మధ్య ఉన్న 35 కిలోమీటర్ల సింగిల్ లైన్‌లోనూ గంటకు 110 కిలోమీటర్ల వేగంతో రైళ్లను నడిపే అవకాశం ఉందని ప్రతిపాదకులు పేర్కొంటున్నారు. ఈ మార్గంలో నమో భారత్ ర్యాపిడ్ రైలు లేదా మెము రైలును ప్రవేశపెడితే సికింద్రాబాద్–కరీంనగర్ మధ్య ప్రయాణ సమయాన్ని మూడు నుంచి మూడున్నర గంటల నుంచి నాలుగు గంటలలోపు పరిమితం చేయవచ్చని అంచనా వేస్తున్నారు.కొత్త రైలు అందుబాటులోకి వస్తే సామాన్య, మధ్యతరగతి ప్రయాణికులకు బస్సులతో పోలిస్తే చౌకైన ప్రయాణ సదుపాయం లభిస్తుంది. ముఖ్యంగా ఉప్పల్, ఘట్‌కేసర్, చర్లపల్లి, మౌలాలి, సికింద్రాబాద్ ప్రాంతాల్లో నివసించే ఉత్తర తెలంగాణ ప్రజలకు తమ నివాస ప్రాంతాలకు సమీపంలోని స్టేషన్ల నుంచే రైలు ఎక్కే అవకాశం ఉంటుంది. దీనివల్ల నగరంలోని రద్దీ ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గడంతో పాటు రోడ్డు ప్రయాణంపై ఆధారపడటం కూడా తగ్గుతుంది. కరీంనగర్, పెద్దపల్లి, కాజీపేట, సికింద్రాబాద్ మధ్య విద్యా, ఉద్యోగ, వ్యాపార సంబంధాలు మరింత బలోపేతమవుతాయి. హైదరాబాద్‌లో పనిచేస్తూ స్వగ్రామాలకు తరచూ వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులకు ఈ రైలు సేవలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. ఇప్పటికే రైల్వే మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్న నేపథ్యంలో ప్రయాణికుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని రైల్వే శాఖ నమో భారత్ లేదా మెము రైలు ప్రతిపాదనను పరిశీలించాలనే డిమాండ్ వినిపిస్తోంది.

అనిరుధ్ రెడ్డి.. కోమటిరెడ్డిపై చర్యలు ఉంటాయా

హైదరాబాద్, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్):

ఒక రాష్ట్రంలో ఒక ప్రభుత్వం అధికారంలో ఉంటే.. ప్రతిపక్షం విమర్శలు చేస్తుంది. ఆరోపణలు చేస్తుంది. నిరసనలు చేపడుతుంది. ఆందోళనలకు పిలుపునిస్తుంది. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఇందుకు భిన్నంగా జరుగుతోంది. అధికార పార్టీ మీద అధికార పార్టీ ఎమ్మెల్యేలు.. ముఖ్యంగా ముఖ్యమంత్రి నాయకత్వం మీద ఎమ్మెల్యేలు.. ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిరసనలు చేపడుతున్నారు. బహిరంగ సమావేశాలలో కీలకమైన వ్యాఖ్యలు చేస్తున్నారు.ఒకవేళ ఇలాంటి పరిస్థితి గనుక భారత రాష్ట్ర సమితిలో ఉండి ఉంటే కేసిఆర్ తన్ని తరిమేసేవాడు. అప్పట్లో ఈటల రాజేందర్ గులాబీ పార్టీకి ఓనర్లు మేము అన్నందుకు కేసిఆర్ బయటికి పంపించాడు. దానికంటే ముందు తాటికొండ రాజయ్య వ్యవహార శైలి మీద అభియోగాలు రావడంతో మంత్రివర్గం నుంచి కెసిఆర్ తొలగించారు. కానీ కాంగ్రెస్ పార్టీకి ఇది చేతకాదు. పైగా అధిష్టానం దగ్గర లాబీయింగ్ చేసుకునే వాళ్లకు బ్రహ్మాండంగా పదవులు ఉంటాయి. ఇటీవల కాలంలో రేవంత్ రెడ్డి మీద.. అప్పటి మంత్రి కొండా సురేఖ.. ఆమె కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాలలో సంచలనం సృష్టించాయి. సుస్మిత చేసిన వ్యాఖ్యల పట్ల అనేక రకాలుగా చర్చలు.. ఇతర సంప్రదింపులు జరిపిన అధిష్టానం ఎట్టకేలకు రేవంత్ రెడ్డి ఒత్తిడి తీసుకొస్తే సురేఖను మంత్రివర్గం నుంచి తప్పించింది.ఇక అప్పటినుంచి సురేఖ పార్టీ కార్యక్రమాలలో పాల్గొనడం లేదు. పైగా గులాబీ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కు క్షమాపణ చెప్పారు. అప్పటి రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా అలా వ్యవహరించాల్సి వచ్చిందని ఆమె వివరించారు. ఇక కొండా సురేఖ మాదిరిగానే జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.. మరో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి మీద విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్నప్పటికీ.. ప్రజలు ప్రభుత్వం తీరుపై సంతృప్తిగా లేరని ఆయన అనేక సందర్భాలలో విమర్శలు చేస్తున్నారు. తాజాగా కూడా ముఖ్యమంత్రి నేరుగా ప్రస్తావిస్తూ రాజగోపాల్ రెడ్డి విమర్శలు చేశారు. గతంలో ముఖ్యమంత్రిని విమర్శించినందుకే కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తప్పించారు. అనిరుధ్ రెడ్డి.. రాజగోపాల్ రెడ్డి మీద కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చర్యలు తీసుకుంటుందా.. అలాంటి అవకాశం ఉందా అనే చర్చ ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా నడుస్తోంది.రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలకు సహజంగానే సమస్తే తెలంగాణ ప్రాధాన్యం ఇచ్చింది. టీ న్యూస్ నిన్నటి నుంచి ఈ వ్యవహారాన్ని గొప్పగా ప్రచారం చేసుకుంటున్నది. అయితే కొంతమంది మాత్రం రాజగోపాల్ రెడ్డి గులాబీ పార్టీ కండువా కప్పుకుంటున్నారని అంటున్నారు. మరికొందరేమ వైసీపీలో చేరి.. తెలంగాణ అధ్యక్షుడిగా పనిచేస్తారని చెబుతున్నారు. అందువల్లే ఆయన రేవంత్ రెడ్డి మీద విమర్శలు చేస్తున్నారని చెబుతున్నారు. వాస్తవానికి ఇటీవల నల్గొండలో జరిగిన ఒక సమావేశంలో రాజగోపాల్ రెడ్డి రేవంత్ రెడ్డి ని కలిశారు. వేదిక మీద కుశల ప్రశ్నలు వేసుకొని కనిపించారు. దీనిని గులాబీ పార్టీ అనుకూల సోషల్ మీడియా గ్రూపులో నెగిటివ్గా ప్రచారం చేసాయి. రాజగోపాల్ రెడ్డి ఒక అడుగు వెనక వేశారని చెప్పుకొచ్చాయి. కానీ యాదృచ్ఛికంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడిన మాటలకు నిన్నటి నుంచి ప్రాధాన్యం ఇవ్వడం మొదలుపెట్టాయి. ఒకవేళ చర్యలు తీసుకుంటే అనిరుద్ రెడ్డి.. రాజగోపాల్ రెడ్డి ఏ పార్టీలోకి వెళ్తారు అనే చర్చ నడుస్తోంది. అనిరుద్ రెడ్డి ఓపెన్ గా మాట్లాడతారు. గులాబీ పార్టీలో కొంతమందికి మినహా మిగతా వారికి అంతర్గత స్వేచ్ఛ ఉండదు. అలాంటి పార్టీలో అనిరుద్ రెడ్డి ఉంటారా అనేది ఒక అనుమానం. ఇక రాజగోపాల్ రెడ్డి కూడా అలాంటి తరహా వ్యక్తిత్వం ఉన్న నాయకుడే. గతంలో ఆయన మునుగోడు ఉప ఎన్నికలు వచ్చినప్పుడు కమలం పార్టీలో చేరారు. 2023లో కాంగ్రెస్లో చేరారు. ఇప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. కాంగ్రెస్ నుంచి కమలం పార్టీలోకి వెళ్లే అవకాశం లేదు. ఒకవేళ గులాబీ పార్టీలోకి వెళితే అప్పుడు ఆయన చేసిన విమర్శలకు సార్ధకత ఉండదు. మొత్తంగా చూస్తే అధిష్టానం వీరిద్దరి మీద చర్యలు తీసుకోకుండా పొమ్మను లేక పొగ పెట్టే సామెతను నిజం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

వితంతు పింఛన్ కోసం రూ.10 వేల లంచం..

ఏసీబీ వలలో పంచాయతీ కార్యదర్శి!

కరీంనగర్, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్):

మానకొండూర్ మండలం లక్ష్మీపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి లావుడ్య చవన్ లాల్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. వితంతు పింఛన్ మంజూరు చేయడానికి ఓ వ్యక్తిని రూ.10,000 లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. లంచం తీసుకుంటున్న సమయంలో ఏసీబీ కరీంనగర్ రేంజ్ అధికారులు పక్కా ప్రణాళికతో ట్రాప్ చేసి కార్యదర్శిని పట్టుకున్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకు బాండ్ల వెరిఫికేషన్ షెడ్యూల్ విడుదల

రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా తేదీలు, కేంద్రాల వివరాలు ప్రకటించిన సీఐడీ

రూ.447 కోట్ల కుంభకోణం.. 1.65 లక్షల మంది బాధితులకు వెరిఫికేషన్

హైదరాబాద్, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్):

అగ్రిగోల్డ్ డిపాజిటర్లకు సంబంధించిన బాండ్ పత్రాల వెరిఫికేషన్ ప్రక్రియకు తెలంగాణ సీఐడీ శాఖ డైరెక్టర్ షెడ్యూల్ విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలు, మండలాల వారీగా వెరిఫికేషన్ తేదీలు, కేంద్రాలు, వెరిఫికేషన్ నిర్వహించే అధికారుల వివరాలను ప్రకటించింది. అగ్రిగోల్డ్‌కు సంబంధించిన సుమారు రూ.447 కోట్ల కుంభకోణంలో ఇప్పటికే ముగ్గురు నిందితులను సీఐడీ అరెస్టు చేసింది. ఈ వ్యవహారంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.65 లక్షల మంది బాధితులు ఉన్నట్లు గుర్తించారు. బాధితులకు సంబంధించిన డిపాజిట్ బాండ్ పత్రాలు, ఇతర ఆధారాల పరిశీలన కోసం ప్రత్యేకంగా వెరిఫికేషన్ కార్యక్రమాన్ని చేపడుతోంది. ఈ మేరకు జిల్లాలు, మండలాల వారీగా వెరిఫికేషన్ తేదీలు, నిర్వహించే ప్రదేశాలు, బాధ్యతలు నిర్వర్తించే అధికారుల వివరాలతో కూడిన సమగ్ర షెడ్యూల్‌ను సీఐడీ విడుదల చేసింది. వెరిఫికేషన్‌కు హాజరయ్యే బాధితులు తప్పనిసరిగా తమ వద్ద ఉన్న అగ్రిగోల్డ్ డిపాజిట్ బాండ్ పత్రాలు, సంబంధిత రశీదులు, గుర్తింపు కార్డులు తదితర అవసరమైన ఆధారాలను తీసుకురావాలని సూచించింది. బాధితులు తమకు కేటాయించిన తేదీ, వెరిఫికేషన్ కేంద్రం వివరాలను పరిశీలించి, నిర్ణీత సమయంలో సంబంధిత అధికారుల ఎదుట హాజరుకావాలని సీఐడీ కోరింది. అగ్రిగోల్డ్ బాధితులందరికీ ఈ సమాచారాన్ని చేరవేయడంతో పాటు వెరిఫికేషన్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మీడియా సంస్థలు విస్తృత ప్రచారం కల్పించాలని విజ్ఞప్తి చేస్తుంది.

ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం

సి. బెళగల్, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్):

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా సి. బెళగల్ మండల కేంద్రంలో ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల విధులను సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా నిర్వహించేందుకు అవసరమైన అంశాలపై సంబంధిత అధికారులకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీఓ రాణెమ్మ, డిప్యూటీ ఎంపీడీఓమహేశ్వరి పాల్గొన్నారు. మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్ (ఎంఓటీలు) రామాంజినేయులు, ధనుంజయ, రంగన్న శిక్షణ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ప్రిసైడింగ్ అధికారులు పాటించాల్సిన వివిధవిధానాలు, పోలింగ్ ప్రక్రియ, ఎన్నికల నియమ నిబంధనలు, విధుల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని, ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని శిక్షకులు సూచించారు.

జానీ వాకర్ పేరుతో చీప్ లిక్కర్

హైదరాబాద్, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్):

కల్తీకి కాదేది అనర్హం అన్న తీరుగా నకిలీ ఉత్పత్తుల తయారీ గ్యాంగ్స్ చెలరేగిపోతున్నాయి. నీళ్లు కల్తీ, పాలు కల్తీ, టీపొడి, షాంపులు, పేస్టులు, ఆఖరికి బియ్యం సైతం ప్లాస్టిక్ రూపంలో మార్కెట్లోకి తీసుకువచ్చి మోసం చేస్తున్నారు. ఆఖరికి సంతోషంలోనో, బాధాలోనే తాగే మందు సైతం కల్తీ చేసేస్తున్నారు. ఖరీదైన బ్రాండ్స్, ఫారిన్ స్కాచ్ తాగుతున్నాం, కిక్కే వేరప్పా అనుకుంటూ వేలకు వేలు పోసి మరీ ప్రీమియం లిక్కర్ కొంటున్న మందుబాబులకు కల్తీ గ్యాంగ్ షాక్ ఇచ్చింది. ఆ లిక్కర్ బాటిల్స్ విదేశీ బ్రాండ్ స్కాచ్, విస్కీలు కాదని, పక్కా లోకల్ చీప్ లిక్కర్ అని పోలీసులు స్పష్టం చేశారు. హైదరాబాద్ శివారు శంషాబాద్ కేంద్రంగా సాగుతున్న కల్తీ స్కాచ్ దందా గుట్టును రట్టు చేశారు. గతంలో డిస్టిలరీలో పనిచేసిన అనుభవం ఉన్న వంగలి అశోక్ అనే వ్యక్తి, తన అతి తెలివితేటలతో కల్తీ లిక్కర్ మందు విక్రయిస్తూ మందుబాబుల జేబులకు చిల్లు పెట్టాడు. అశోక్ ముందుగా శంషాబాద్‌కు చెందిన పాత సామాన్లు కొనుగోలు చేసి విక్రయించే మహమ్మద్ యాకూబ్ పాషా సాయంతో, ఫంక్షన్లు, పబ్బుల్లో వాడి పడేసిన ఖాళీ జానీ వాకర్, 100 పైపర్స్, డ్యూయర్స్ వంటి ఖరీదైన విదేశీ బ్రాండ్ బాటిళ్లను సేకరిస్తాడు. ఆ తర్వాత అశోక్ తన ఇంటినే ఒక మినీ డిస్టిలరీలా మార్చిపడేశాడు. కేవలం 500, 600 రూపాయలు ఉండే డౌన్ టౌన్ లోకల్ లిక్కర్ తెచ్చి, దాన్ని ఆ ప్రీమియం బాటిళ్లలో నింపి, అసలు సీల్ ఏమాత్రం చెదరకుండా పక్కాగా ప్యాక్ చేసేవాడు. ఆ తర్వాత ఆ ప్రీమియం లిక్కర్ బాటిల్స్ స్థానికంగా ఉండే కస్టమర్లకు డిస్కౌంట్లు ప్రకటిస్తూ వేల రూపాయలకు విక్రయిస్తూ జేబులు నింపుకున్నాడని పోలీసులు గుర్తించారు.ఈ నకిలీ స్కాచ్ లిక్కర్ దందాపై పక్కా సమాచారం అందుకున్న పోలీసులు అశోక్ ఇంటిపై మెరుపు దాడి చేశారు. ఇంట్లో కల్తీ మందు నింపిన 10 ప్రీమియం బాటిళ్లతో పాటు, రీఫిల్లింగ్ కోసం సిద్ధంగా ఉంచిన 30కి పైగా ఖాళీ ఫారిన్ బ్రాండ్ సీసాలను చూసి షాకయ్యారు. లిక్కర్ బాటిళ్లతో పాటు ఖాళీ బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు అశోక్, యాకూబ్ పాషాలను అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.ఇప్పటివరకు ఈ కల్తీ స్కాచ్‌ను కొనుగోలు చేసి స్థానిక కస్టమర్ల వివరాలను కూడా ఎక్సైజ్ అధికారులు, పోలీసులు ఆరా తీస్తున్నారు. ఫారిన్ బ్రాండ్ స్కాచ్, విస్కీ అని బిల్డప్ ఇస్తూ పార్టీలు చేసుకునే మందుబాబులు తాము చివరికి చీప్ లిక్కర్ తాగామా అంటూ ఆశ్చర్యపోతున్నారు.

ఇబ్రహీంపట్నంలో కలకలం..

గాంధీనగర్ కాలనీలో మనిషి పుర్రె లభ్యం

మంగళ వారం కాలు.. నేడు పుర్రె.

వరుసగా బయటపడుతున్న మానవ అవశేషాలతో స్థానికుల్లో ఆందోళన.

రంగారెడ్డి, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్):

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ కాలనీలో మనిషి పుర్రె లభ్యం కావడం స్థానికంగా కలకలం రేపింది. ఇటీవల ఇదే ప్రాంతంలో మనిషి కాలు బయటపడగా, తాజాగా పుర్రె లభ్యం కావడంతో ఈ ఘటన మరింత చర్చనీయాంశంగా మారింది. వరుసగా మానవ అవశేషాలు బయటపడుతుండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పుర్రెను పరిశీలించారు. అవశేషాలు ఎవరివి? అక్కడికి ఎలా వచ్చాయి? అనే కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. ఇటీవల లభించిన కాలు, తాజాగా బయటపడిన పుర్రె ఒకే వ్యక్తికి సంబంధించినవా? లేక వేర్వేరు ఘటనలకు సంబంధించాయా? అనే విషయాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది. పుర్రె లభ్యమైన ప్రాంతాన్ని పరిశీలిస్తూ పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. వరుసగా మానవ అవశేషాలు బయటపడటంతో గాంధీనగర్ కాలనీ పరిసరాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. పోలీసుల దర్యాప్తులో మరిన్ని వివరాలు వెల్లడికానున్నాయి.

అమెరికాలో రోడ్డు ప్రమాదం

నల్గొండ యువకుడి మృతి

నల్గొండ : నల్గొండ జిల్లా మునుగోడుకు చెందిన సాయితేజ(25) ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లి, వారం క్రితమే ఉద్యోగం సంపాదించాడు. కారులో వెళ్తుండగా ఓ జింక అడ్డు రావడంతో దాన్ని ఢీకొట్టి కారు ఆగిపోయింది. అదే సమయంలో వెనక నుంచి వచ్చిన వాహనాలు అతడి కారును గుద్దాయి. తీవ్రంగా గాయపడిన సాయితేజను ఆసుపత్రికి తరలించగా, అప్పటికే చనిపోయినట్లు డాక్టర్లు చెప్పారు. దీంతో కుటుంబంలో విషాదం నెలకొంది.

తెలంగాణలో బీసీ డిప్యూటీ సీఎం డిమాండ్ !

హైదరాబాద్, నవంబర్ 21 (జై భీమ్ న్యూస్):

తెలంగాణ మంత్రివర్గ విస్తరణ, పునర్వ్యవస్థీకరణపై చర్చలు ఊపందుకున్న వేళ, రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయాల్లో బీసీ డిప్యూటీ సీఎం డిమాండ్ ఒక్కసారిగా కాకరేపుతోంది. రాష్ట్ర జనాభాలో 56 శాతానికి పైగా ఉన్న బలహీన వర్గాలకు అధికారంలో సముచిత వాటా కల్పించాలంటూ ఆ సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ నేతలు, మంత్రులు ఏకంగా అగ్రనేత రాహుల్ గాంధీ వద్దే తమ గళాన్ని వినిపించడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు 15 మంది మంత్రులు ఉండగా, కేబినెట్‌లో ఇంకా రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఈ విస్తరణలోనే ప్రస్తుత ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు అదనంగా ఒక బీసీ నేతకు డిప్యూటీ సీఎం పీఠం కట్టబెట్టాలనే ప్రతిపాదన పార్టీలో తీవ్ర చర్చకు దారితీసింది.జనాభా ప్రాతిపదికన హక్కులు, అధికారం దక్కాలి .. అంటూ దేశవ్యాప్తంగా కులగణన, సామాజిక న్యాయం నినాదాన్ని భుజానికెత్తుకున్న రాహుల్ గాంధీకి ఇప్పుడు సొంత రాష్ట్రం తెలంగాణలోనే అసలైన పరీక్ష ఎదురైంది. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడంలో బీసీ ఓటర్ల పాత్ర అత్యంత కీలకమైనప్పటికీ, కేబినెట్‌లో ఆ సామాజిక వర్గానికి ఆశించిన స్థాయిలో ప్రాతినిధ్యం దక్కలేదనే అసంతృప్తి మొదటి నుంచీ ఉంది. ఇటీవలే పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ భవిష్యత్తులో బీసీ ముఖ్యమంత్రి ఉంటారంటూ చేసిన వ్యాఖ్యలు పార్టీలో కొత్త సమీకరణాలకు తెరలేపాయి. ఇప్పుడు ఏకంగా బీసీ డిప్యూటీ సీఎం పదవి కోసం నేతలు ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ చేస్తుండటంతో, రాహుల్ గాంధీ తన సామాజిక న్యాయ సిద్ధాంతాన్ని ఇక్కడ ఎంతవరకు అమలు చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది.అయితే, బీసీ నేతకు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వడానికి పార్టీలోని సీనియర్ నేతలు, అగ్రవర్ణ వర్గాలు అంత సులభంగా అంగీకరిస్తాయా అన్నదే అసలు ప్రశ్న. ఇప్పటికే కేబినెట్‌లోని రెండు ఖాళీల కోసం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి,ప్రేమ్‌సాగర్ రావు వంటి సీనియర్ నేతలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మరోవైపు, ఇప్పటికే ఒక డిప్యూటీ సీఎం పదవి ఎస్సీ సామాజిక వర్గం వద్ద ఉండగా, మరో డిప్యూటీ సీఎం పదవిని సృష్టిస్తే అధికార కేంద్రాలు పెరిగి పరిపాలనలో సమన్వయ లోపం తలెత్తుతుందని సీనియర్లలోని ఒక వర్గం వాదిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కేబినెట్ కూర్పులో సామాజిక సమతుల్యతతో పాటు, పార్టీలో తన పట్టు సడలకుండా జాగ్రత్త పడాల్సిన సున్నితమైన పరిస్థితి నెలకొంది.వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు మరో రెండేళ్ల సమయం మాత్రమే ఉన్నందున , డిసెంబర్‌లో జరగనున్నట్లు భావిస్తున్న కేబినెట్ విస్తరణ కాంగ్రెస్ భవిష్యత్తుకు అత్యంత కీలకం కానుంది. ఒకవేళ అధిష్టానం బీసీ డిప్యూటీ సీఎం డిమాండ్‌ను పక్కనపెడితే,రాష్ట్రంలోని మెజారిటీ ఓటు బ్యాంకు అయిన బలహీన వర్గాలు పార్టీకి దూరమయ్యే ప్రమాదం ఉంది. ప్రతిపక్షాలైన బీఆర్ఎస్,బీజేపీలు ఇదే అంశాన్ని ఆయుధంగా చేసుకుని కాంగ్రెస్‌ను ఇరుకున పెట్టే అవకాశం ఉంది. అలాగని డిప్యూటీ సీఎం పదవి ఇస్తే,ఆ పదవి కోసం పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి లేదా ఇతర సీనియర్ బీసీ నేతల మధ్య పోటీ నెలకొని అంతర్గత కుమ్ములాటలు బయటపడే ఛాన్స్ ఉంది.మొత్తంగా చూస్తే, తెలంగాణ కాంగ్రెస్‌లో 'బీసీ డిప్యూటీ సీఎం' అంశం ఇప్పుడు అధిష్టానానికి కత్తిమీద సాములా మారింది.కేవలం నినాదాలు, హామీలతోనే సరిపెట్టకుండా 56 శాతం జనాభా ఉన్న బీసీలకు అత్యున్నత పదవి ఇచ్చి రాహుల్ గాంధీ చరిత్ర సృష్టిస్తారా, లేక సీనియర్ల ఒత్తిడికి తలొగ్గి పాత ఫార్ములాతోనే సర్దుబాటు చేస్తారా అన్నది వేచి చూడాలి.


జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

‘జనవరి 12 విడుదల’ సినిమా నుంచి ‘డివికి డివికి’ సాంగ్ రిలీజ్



విక్టరీ వెంకటేష్, నందమూరి కల్యాణ్ రామ్ మోస్ట్ అవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ‘జనవరి 12 విడుదల’. హిట్ మెషీన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ అయింది. కలర్‌ఫుల్ ఫస్ట్ లుక్ పోస్టర్లు, ఎంటర్‌టైనింగ్ ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్, శ్రీమతి అర్చన, జీ స్టూడియోస్ సమర్పిస్తున్నాయి. కీర్తి సురేష్, కృతి శెట్టి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ‘బావ బామ్మర్ది సొజన్యంతో’ అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమా ఫ్యామిలీ ఎమోషన్స్, కామెడీ, కమర్షియల్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో ప్రేక్షకులను అలరించనుంది. తాజాగా మేకర్స్ ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్‌ను ప్రారంభిస్తూ ఫస్ట్ సింగిల్ ‘డివికి డివికి’ ని రిలీజ్ చేశారు. జి.వి. ప్రకాష్ కుమార్ కంపోజ్ చేసిన “డివికి డివికి” అమ్మాయిలందరికీ అంకితం చేసిన వైబ్రెంట్ సెలబ్రేషన్ సాంగ్. ఫెస్టివ్ ఎనర్జీ, కలర్‌ఫుల్ విజువల్స్, ఆకట్టుకునే రిథమ్‌తో ఈ పాట సాగుతుంది. అనంత శ్రీరామ్ అందించిన లిరిక్స్ వదిన, మరదళ్ల మధ్య ఉండే ఆప్యాయత, సరదా సంభాషణలను చాలా అందంగా చూపించాయి. మధు ప్రియ, హరి ప్రియ తమ ఎనర్జిటిక్ వాయిస్‌తో పాటకు మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చారు. బృంద మాస్టర్ కొరియోగ్రఫీ ఈ పాటకు మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డాన్స్ సీక్వెన్స్‌లను చాలా ఎంగేజింగ్‌గా, విజువల్‌గా ఆకట్టుకునేలా రూపొందించారు. కీర్తి సురేష్, కృతి శెట్టి తమ ట్రెడిషనల్ లుక్స్, చలాకీ ఎక్స్‌ప్రెషన్స్, ఎనర్జీ, గ్రేస్‌ఫుల్ డాన్స్ మూవ్స్‌తో పాటలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇద్దరి మధ్య కెమిస్ట్రీ, తెరపై కనిపించే ఆప్యాయత పాటను మరింత ఆహ్లాదకరంగా మార్చాయి. వెంకటేష్, కల్యాణ్ రామ్ కూడా ఈ సెలబ్రేషన్స్‌లో జాయిన్ అయి మరింత సందడి చేశారు. ముఖ్యంగా ఈ పాటలోని క్యాచీ హుక్ స్టెప్ సోషల్ మీడియా ఆడియన్స్‌ను ఆకట్టుకునేలా ఉంది. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, యూట్యూబ్ షార్ట్స్‌లో ఈ స్టెప్ ట్రెండ్ అయ్యింది. అనిల్ రావిపూడి తన సినిమాల్లో కంపోజర్స్ నుంచి క్యాచీగా, ప్రేక్షకులకు వెంటనే కనెక్ట్ అయ్యే మ్యూజికల్ నంబర్స్‌ను తీసుకోవడంలో తన ప్రత్యేకతను మరోసారి చూపించారు. ‘డివికి డివికి’ ఎనర్జిటిక్ కంపోజిషన్, లైవ్లీ కొరియోగ్రఫీ, కలర్‌ఫుల్ విజువల్ ప్రెజెంటేషన్‌తో ఈ పాట మంచి సెలబ్రేషన్ నంబర్‌గా రూపొందింది. ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు మ్యూజిక్ చార్ట్స్‌లోనూ తనదైన ముద్ర వేసింది. ఈ సినిమాకు జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా, సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. తమ్మిరాజు ఎడిటర్‌గా, ఏఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. ఎస్. కృష్ణ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా సంక్రాంతి పండుగ సీజన్‌లో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ గా జనవరి 12, 2027న థియేటర్లలో గ్రాండ్ గా రిలీజ్ కానుంది. నటీనటులు:విక్టరీ వెంకటేష్, నందమూరి కల్యాణ్ రామ్, కీర్తి సురేష్, కృతి శెట్టి.

ఇడుపు కాయితం” సినిమా నుంచి ‘గోగులు గోగులు’ లిరికల్ సాంగ్



ప్రొడ్యూసర్స్ బన్నీ వాస్, తబిత సుకుమార్ తమ బన్నీ వాస్ వర్క్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్ పై ప్రియదర్శి హీరోగా నిర్మిస్తున్న సినిమా “ఇడుపు కాయితం”. ఈ సినిమాలో ఫోక్ సాంగ్స్ ద్వారా పేరు తెచ్చుకున్న నటి నాగదుర్గ హీరోయిన్ గా నటిస్తోంది. ఫ్యామిలీ బ్యాక్ డ్రాప్ స్టోరీతో ఎంటర్ టైనింగ్ డ్రామాగా “ఇడుపు కాయితం” సినిమాను యువ దర్శకుడు వంశీరెడ్డి దొండపాటి రూపొందిస్తున్నారు. ఈ సినిమా డిసెంబర్ 11న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు “ఇడుపు కాయితం” సినిమా నుంచి ‘గోగులు గోగులు..’ లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి బ్యూటిఫుల్ ట్యూన్ తో ‘గోగులు గోగులు..’ సాంగ్ కంపోజ్ చేశారు. శ్రీలత (నాగదుర్గ), శ్రీనివాస్ (ప్రియదర్శి) వివాహ వేడుక నేపథ్యంలో ఈ పాట చిత్రీకరించారు. ఈ పాటకు కొంగరి కృష్ణ సాహిత్యాన్ని అందించగా, అభిక్య తనికెళ్ల, తరుణి, రచిత రాయప్రోలు, జయశ్రీ పల్లెం, స్నిగ్ధ శర్మ పాడారు. ‘గోగులు గోగులు..’ సాంగ్ ఎలా ఉందో చూస్తే – ‘గోగులు గోగులు గోపాలకృష్ణుడు సేలి, గోగులు గోగులు గోపాలకృష్ణుడు సేలి, గోగులు గోగులు గోపాలకృష్ణుడు ఆనంద బాలుడు నందకుమారుడు, రమ్మనరే రమ్మనరే నలుగుకు నా ముద్దు గోపాలకృష్ణున్ని, రమ్మనరే నలుగుకు నా ముద్దు గోపాల కృష్ణుని...’ అంటూ ఆకట్టుకునేలా సాగుతుందీ పాట. నటీనటులు – ప్రియదర్శి, నాగదుర్గ, శివజ్యోతి (తీన్మార్ సావిత్రి), సుజాత (జోర్దార్), చంద్రవ్వ, మౌనిక రెడ్డి, రచ్చరవి, బిత్తిరి సత్తి, అభయ్ బేతిగంటి, మైమ్ మధు, తదితరులు

సరికొత్త ప్రయోగంగా ‘ది లక్ష్మణ ? అన్‌టోల్డ్ స్టోరీ’ మూవీ



అత్యాధునిక ఏఐ సాంకేతికతతో ఫోటోరియలిస్టిక్ విజువల్స్, రామాయణంలోని లక్ష్మణుడి వీరగాథను ఆవిష్కరించే ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ ‘ది లక్ష్మణ ? అన్‌టోల్డ్ స్టోరీ’. రామాయణ మహాకావ్యంలో శ్రీరాముడికి అండగా నిలిచి, ఎన్నో సాహసాలు చేసిన మహా యోధుడు, శ్రీరాముని సోదరుడు లక్ష్మణుడి జీవితంలోని వెలుగులోకి రాని విశేషాలను వెండితెరపై ఆవిష్కరించేందుకు ‘ది లక్ష్మణ ? అన్‌టోల్డ్ స్టోరీ’ పేరుతో ఓ ప్రతిష్ఠాత్మక చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అత్యాధునిక ఏఐ సాంకేతికతను ఉపయోగించి, భారతదేశంలోనే తొలి ఫోటోరియలిస్టిక్ ఏఐ చిత్రంగా ఈ ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తున్నారు. సరికొత్త కథనం, అత్యాధునిక సాంకేతికత, అద్భుతమైన విజువల్స్‌తో రూపొందుతున్న ఈ చిత్రం భారతీయ చలనచిత్ర నిర్మాణ రంగంలో ఓ కొత్త అధ్యాయానికి నాంది పలకనుంది. రామాయణంలో లక్ష్మణుడి పాత్ర, ఆయన సాహసాలు, త్యాగాలు, వీరత్వాన్ని సరికొత్త కోణంలో ప్రేక్షకులకు పరిచయం చేయనున్నారు. శ్రీమతి మాతా రాజేశ్వరి సమర్పణలో భూమాత ఆర్ట్స్ పతాకంపై ఈ చిత్రం రూపొందుతోంది. పి రాధాకృష్ణ కథను అందించడంతో పాటు దర్శకత్వం వహిస్తున్నారు. పవన్ మాతా, నితిన్ మాతా నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. బియాండ్ ఎక్స్ స్టూడియో, నిజీజూనీ.బతి సంస్థలు ఏఐ సాంకేతిక నిర్మాణ బాధ్యతలను నిర్వహిస్తున్నాయి. ఈ చిత్రాన్ని తెలుగు, ఇంగ్లీష్, హిందీ, కన్నడ, తమిళం, మలయాళం భాషల్లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా అన్ని భాషల ప్రేక్షకులకు చేరువయ్యేలా భారీ స్థాయిలో ఈ ప్రాజెక్ట్‌ను రూపొందిస్తున్నారు. ఇటీవల ఈ చిత్ర అధికారిక పోస్టర్‌ను ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ తన ఎక్స్ (చీ) ఖాతా ద్వారా డిజిటల్‌గా విడుదల చేయగా, మల్కాజిగిరి ఎంపీ, కేంద్ర మంత్రి శ్రీ ఈటల రాజేందర్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఒక గొప్ప యోధుడి జీవితం, ఇప్పటివరకు పెద్దగా తెలియని ఆయన వీరగాథను అత్యాధునిక ఏఐ సాంకేతికతతో ప్రపంచానికి పరిచయం చేయనున్న ‘ది లక్ష్మణ ? అన్‌టోల్డ్ స్టోరీ’ పై సినీ ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంటోంది.

‘ఈఎన్ఈ రిపీట్’ సినిమాతో నా కెరీర్‌లో ఫస్ట్ టైమ్ గొప్ప ఎక్స్‌పీరియన్స్ : హీరో విశ్వక్ సేన్



తరుణ్ భాస్కర్ దాస్యం దర్శకత్వంలో వచ్చిన లేటెస్ట్ బ్లాక్‌బస్టర్ ‘ఈఎన్ఈ రిపీట్’. ‘ఈ నగరానికి ఏమైంది’ సినిమాకు సీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రంలో క్రేజీ గ్యాంగ్ విశ్వక్ సేన్, అభినవ్ గోమఠం, వెంకటేష్ కాకుమాను, శ్రీనాథ్ మాగంటి మరోసారి ప్రేక్షకులను అలరించారు. ఎస్ ఒరిజినల్స్, రూట్‌నోడ్ సినిమా బ్యానర్లపై సృజన్ యరబోలు, సందీప్ నాగిరెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. నవంబర్ 19న గ్రాండ్‌గా థియేటర్లలో రిలీజ్ అయిన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్‌తో హౌస్‌ఫుల్ కలెక్షన్స్‌తో రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు.

ప్రెస్ మీట్‌లో డైరెక్టర్ తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ.. ఇండస్ట్రీలో, మన చుట్టుపక్కల ఏదైనా చేస్తున్నప్పుడు ఈజీగా జడ్జ్ చేస్తారు. వీళ్లు ఏం తీస్తారు? ఇలాంటి మాటలు చాలా విని వచ్చాం. కానీ ఒక బ్యాచ్ మాత్రం ఎప్పుడూ జడ్జ్ చేయరు. వారే మా ఆడియన్స్. వాళ్లే ఈరోజు మాకు ఇంత మంచి రెస్పాన్స్ ఇచ్చారు. నిజాయితీ ఉంటే సినిమాని మరో స్థాయికి తీసుకెళ్తారని ఈరోజు మరోసారి రుజువైంది. మేము థియేటర్లలోకి వెళ్తున్నప్పుడు ఆడియన్స్ సినిమాని థియేటర్లలో సెలబ్రేట్ చేసుకోవడం చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. ఫిల్మ్ మేకర్‌గా నా జీవితం ఫుల్‌ఫిల్ అయిందని భావిస్తున్నాను. ఆడియన్స్ క్లాప్స్ విన్న తర్వాత ఇంకేం అడగాలని లేను. కలెక్షన్స్ మర్చిపోండి. నా డైరెక్షన్ టీమ్ ఎంత కష్టపడింది అనేవి కూడా ఇప్పుడు అనవసరం. థియేటర్ మళ్లీ రివైవ్ అవుతోంది. అక్కడ ఒక కమ్యూనిటీగా మీరందరూ సినిమాని ఎంజాయ్ చేస్తూ నవ్వుతూ బయటకు రావడం అనేది చాలా గొప్ప ఎక్స్‌పీరియన్స్. థియేటర్‌కి వెళ్లండి. మీకు కచ్చితంగా ఒక సెలబ్రేషన్‌లా ఉంటుంది. దాన్ని మీరు ఫ్రెండ్స్‌తో, ఫ్యామిలీతో ఎక్స్‌పీరియన్స్ చేయాలి. నవంబర్‌లో సినిమాలు ఆడుతాయా లేదా అనేది దీంతో బ్రేక్ అయిపోయింది. నవంబర్‌ని పండగ చేసుకుందాం. థియేటర్‌లో ఒక మ్యాజిక్ జరుగుతోంది. మీరు కచ్చితంగా వెళ్లి చూడాలి. సెలబ్రేట్ సినిమా.. సెలబ్రేట్ థియేటర్స్.

విశ్వక్ సేన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నిన్న పొద్దున్న ప్రశాంతంగా శ్రీరాములు థియేటర్‌లో కూర్చుని ఆడియన్స్‌తో కలిసి సినిమా చూశాను. ప్రేక్షకులు ఇచ్చిన రెస్పాన్స్‌తో థియేటర్ దద్దరిల్లిపోవడం చూస్తుంటే ఎక్కడో తెలియని ఎనర్జీ వచ్చింది. నేను ఇండస్ట్రీకి వచ్చి తొమ్మిదేళ్లు అవుతున్నప్పటికీ ఫస్ట్ టైమ్ ఇలాంటి ఎక్స్‌పీరియన్స్ పొందాను. అలాంటి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చిన డైరెక్టర్ తరుణ్‌కి థాంక్యూ. ఈ సినిమా సక్సెస్ టూర్ చేస్తున్నాము. ఆ టూర్‌లో ఇంకా మాట్లాడదాం. అన్ని సినిమాలు బాగుండాలి. థియేటర్లన్నీ కళకళలాడాలి.

అభినవ్ గోమఠం మాట్లాడుతూ.. మేము మొదటి నుంచి చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. మా ఆడియన్స్ మా నమ్మకాన్ని నిజం చేశారు. తరుణ్ అద్భుతంగా రాసి తీశారు. మేము ఆంధ్రా టూర్ చేస్తున్నాము. అందరినీ కలుస్తాము. అందరూ ఈ సినిమాని థియేటర్లలో ఎంజాయ్ చేయాలని కోరుకుంటున్నాను.

శ్రీనాథ్ మాగంటి మాట్లాడుతూ.. సినిమాకి వచ్చిన రెస్పాన్స్ అదిరిపోయింది. సింగిల్ స్క్రీన్స్, మల్టీప్లెక్స్‌లు అన్ని చోట్లా ఆడియన్స్ ఒకేలా ఎంజాయ్ చేస్తున్నారు. మళ్లీ మళ్లీ చూడాల్సిన సినిమా ఇది. థియేటర్లలో కలుద్దాం.

వెంకటేష్ కాకుమాను మాట్లాడుతూ.. సినిమాని చాలా ఎంజాయ్ చేస్తూ చేశాం. ఆడియన్స్ దానికి కనెక్ట్ అయి థియేటర్లలో అద్భుతమైన రెస్పాన్స్ ఇచ్చారు. ఇది మాకు చాలా అద్భుతమైన ఫీలింగ్. పార్ట్ వన్ కంటే మీరు చూపిస్తున్న ప్రేమ మూడింతలు పెరిగింది. తరుణ్ అన్నకి థాంక్యూ. థియేటర్లలో ఇంకా చూడని వాళ్లు తప్పకుండా చూడండి. ఇంత అద్భుతమైన రెస్పాన్స్ ఇచ్చిన అందరికీ ధన్యవాదాలు.

అనిషా మాట్లాడుతూ.. ఈ సినిమాకి వచ్చిన అద్భుతమైన రెస్పాన్స్ మాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. అందరూ కూడా చాలా మంచి రివ్యూలు ఇచ్చారు. ఇంకా సినిమా చూడని వాళ్లు తప్పకుండా వెళ్లి సినిమా చూడండి.

శివాత్మిక మాట్లాడుతూ.. నాకు ఈ సినిమాలో ఇంత మంచి అవకాశం ఇచ్చిన డైరెక్టర్ తరుణ్ గారికి థాంక్యూ. సినిమాని ఆడియన్స్ అందరూ చాలా గొప్పగా సెలబ్రేట్ చేసుకుంటున్నారు. మా టీమ్ అందరికీ థాంక్యూ. సినిమా విజయం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది.

నిర్మాత సృజన్ మాట్లాడుతూ.. ఇది నా ఫస్ట్ కమర్షియల్ హిట్. ఈ మూమెంట్ కోసం పదేళ్లుగా ఎదురుచూస్తున్నాను. ప్రతి టికెట్ తెగుతున్న కొద్దీ చాలా ఎనర్జీ వస్తోంది. ఇంత మంచి రెస్పాన్స్ ఇచ్చిన ఆడియన్స్‌కి థాంక్యూ. నిజానికి గురువారం సినిమా వేయరు. శిరీష్ గారు 50 షోస్ అయితే గొప్ప అన్నారు. కానీ 120 హౌస్‌ఫుల్స్ వచ్చాయి. అది ఈ ఏడాదికే రికార్డు అని చెప్తున్నారు. శ్రీరాములు థియేటర్‌లో ఐదు నిమిషాలకే మొత్తం షోస్ ఫుల్ అయిపోయాయి. అలాగే తొలిరోజు కూడా అద్భుతంగా ఫుల్ అవుతూ వెళ్లాయి. హౌస్‌ఫుల్ బోర్డ్స్ పడుతుంటే చాలా హ్యాపీగా ఉంది. రేపటి నుంచి ఆంధ్రాలో బ్లాక్‌బస్టర్ టూర్ చేస్తున్నాము. ఇది యూనివర్సల్ కామెడీ. కచ్చితంగా అన్ని చోట్లా అద్భుతంగా ఉంటుంది. ఇంత మంచి రెస్పాన్స్ ఇచ్చిన ప్రేక్షకులకు, మీడియాకు ధన్యవాదాలు. చాలా రిపీట్ వాల్యూ ఉన్న సినిమా ఇది. కచ్చితంగా లాంగ్ రన్ ఉంటుంది.

నిర్మాత సందీప్ నాగిరెడ్డి మాట్లాడుతూ.. రెస్పాన్స్ చూస్తుంటే చాలా హ్యాపీగా ఉంది. సినిమా చూసినందుకు అందరికీ చాలా ధన్యవాదాలు. తప్పకుండా ఈ సినిమాని అందరూ థియేటర్లలో ఆస్వాదిస్తారని కోరుకుంటున్నాను

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM